Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

315440

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, FRIDAY, 4-9-42 * No. 147

"ప్రపంచదృష్టి అంతా భారతదేశంమీదనే ఉంది"

వావెలుప్రధాననేనాని యుద్ధవార్షిక ప్రసంగం

రక్షణపరిస్థితి సమీక్ష

భారత యోధుల ప్రశంస

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:—

"యుద్ధం నాలుగోసంవత్సరం ప్రారంభమైనది. ఒక్కసారి సర్వతోముఖవీక్షణం చేసిచూస్తే గతమహాసంగ్రామం నాలుగోసంవత్సరం ప్రారంభం లోకంటె ఇప్పుడు మహత్తరశుభోదయభవిష్యత్తు కనిపిస్తున్నది." అని భారత ప్రధాననేనాని యీరాత్రి రేడియోలో మాట్లాడుతూ చెప్పిరి.

ఈ ప్రపంచ మహాసంగ్రామంలో భారత దేశానికి గల స్థానం రోమిటి అని ప్రస్తావిస్తూ వావెలుగారు చెప్పిరి:—

"ఇప్పుడు భారతదేశానికి యేర్పడ్డ ఉపద్రవం గత 150 యేండ్లలోను యెప్పుడున్నూ యేర్పడలేదు. అయితే భారత సైన్యం, నైమానికదళం యిదివరలోకంటె సాయుధమై చాలా బలంగాఉన్నది. ఆయుధనిర్మాణ పరిశ్రమ వృద్ధిలోఉంది. భారతయోధుల సైనిక పరాక్రమము అపూర్వంగా సుప్రసిద్ధంగా ఉన్నది.

యుద్ధానికి పూర్వం సిద్ధంగా ఉన్న సైన్యానికి తోడు నేడు వేలకొలది యువకులు ఇండియను ఆఫీసర్లుగా ఉన్నారు. పదిలక్షలుపైగా సైన్యమునజేరిరి. భారత నౌకాదళము, నైమానికదళము వృద్ధిలో ఉన్నవి. ఈ యుద్ధంలో భారతదేశాన్ని రక్షించటానికి జాతి మత వర్ణ విచక్షణ లేకుండా అంతాగూడా సిద్ధంగాఉన్నారు. రాజపుత్రులు, మహారాష్ట్రులు, మద్రాసీలు, పంజాబుయోధులు, సరిహద్దురాష్ట్రపు పటానులు, జట్లు, గార్వాలీలు యింకను యెందరో భారతదేశమున అన్ని ప్రాంతములనుండియు పట్టణములనుండి యూ పల్లెలనుండియు యుద్ధమునకెక్కి బ్రిటిషు మిత్రమండలి సేనలపక్కన నుండి పోరాడుచున్నారు. వీరు సీడిబరానీలో, కెరెనులో అంబాఅలాగీలో, మలయాలో, బర్మాలో తమ పరాక్రమమును చాటిరి. అట్టివారే భారతదేశమును రక్షింపనున్నారు.

భారతదేశంమీద ప్రపంచదృష్టి

ప్రపంచదృష్టి అంతా యిప్పుడు భారతదేశంమీదనే ఉన్నది. ఇది యీదేశమునకు మంచిపరీక్షాసమయము. ఇదే మంచి అవకాశానికి తరుణముగూడాను. దేశీయ సమస్యలతో సింజులాడు రాజకీయవేత్తలుగారి, ఏమాత్రం శకునులేని విద్యార్థులుగాని, యేమాత్రం బాధ్యతలేకుండా ఆల్లరులు చేసేతుంటరులుగాని భారతదేశాన్ని రక్షింపలేరు. భారతయోధులు సుశిక్షితులు తమబలపరాక్రమములతో భారతదేశమును రక్షించుచున్నారు, రక్షించగలరు. వారికి సర్వవిధముల సహాయముచేయవలెను. వారిని మోసముచేయవద్దు. మీరు హృదయపూర్వకముగా వారిని నమ్మండి. వారిప్రతినిధిగా నేను వారి నిపుడు ప్రశంసించుచున్నాను. వారినిగూర్చి నేను గర్వపడుతున్నాను. వారియందు నాకు సంపూర్ణవిశ్వాసం ఉన్నది. వారిపరాక్రమంతోనే మీరు జయించగలరు.

మూడేండ్ల యుద్ధము

ఇప్పటికి యుద్ధం ప్రారంభమై మూడేండ్లైంది. ఐరోపాలో ప్రపంచంలో ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, సత్యం, శీలం ధర్మం అన్నీ నశించేందుకు జర్మనీ తలపెట్టినందువల్ల యీ యుద్ధంలో దిగవలసి వచ్చింది. ఎంతదూరమో యుద్ధమనివారణ లేకుండా ప్రయత్నించినా, లాభంలేకపోయింది. యుద్ధంలో దిగితే ఉండేనష్టం, కష్టం తెలియక పోలేదు. అయినా స్వాతంత్ర్యరక్షణకు సర్వవిధాలా త్యాగంచేయవలసివచ్చినది. న్యాయాన్ని, ధర్మాన్ని పాలించవలసివచ్చింది. ఎన్నో కష్టాలున్నవని తెలిసీ జర్మనీదాడి పెరుర్కోటానికి పూనుకొంటిమి. నిజంగా అనుకున్నదానికంటె కష్టాలు యెక్కువైనవి. ఇప్పుడు ఆశాభంగం నిరుత్సాహం యేర్పడే సమయంలో ఉన్నారు. ఆదివర కెంత కష్టపడ్డా ఆకష్టాలన్నీ మరిచి పోతా మేమో అనిపిస్తుంది' కాని కయిరో లో మా స్కో లో జరిగిన సమావేశాలకు పోయి చూచివచ్చినతరువాత నిరాశ చెక్కుచెదరు తొలగనిపించుచు. ధైర్యవిశ్వాసాలతో మర్యాదాభిమానాలు పనిచేస్తున్నవి. రష్యనుల ధైర్యసాహస పరాక్రమములు ఏమాత్రము తరుగుటలేదు. వారి మాత్రమును లొంగరు.

గతసంగ్రామంనాటిమాట

ఈసమయంలో గత మహాసంగ్రామము ప్పుడు 1917 సం॥రంలో ఎట్లాఉందో జ్ఞాపకముచేసుకోటం బాగుంటుంది. అప్పుడు మనమిత్రము రష్యా విప్లవానంతరం కుంగిపోయెను. ఫ్రెంచిసైన్యము తిరుగుబాటు నుంచి అప్పుడే తెప్పరిల్లుకొంటుండెను. బ్రిటిషుసైన్యం పాషెనుడేలువద్ద నిరర్థకమయినయుద్ధాన్ని చేస్తుండెను. మిత్రులు ఇటలీవారు కాపరిటోవద్ద జెబ్బతినటానికి సిద్ధంగా ఉండిసహాయాన్ని అపేక్షిస్తుండిరి. శత్రు జఖాంతర్గాములు తీవ్రంగా పనిచేస్తూ ఓడలను యిప్పటికంటె యెక్కువగా ముంచేస్తుండిరి. ఏప్రిలులో అమెరికా యుద్ధాన్ని ప్రకటించినా వారి సైన్యాలు సిద్ధంకావటాని కెన్నో నెలలు పట్టింది. 1918 లో జర్మనుఉద్ధతి యెక్కువగా ఉండెను. అయినా ఆసంవత్సరం పూర్తికాకముందే మనశత్రువులు అంతిమసంధి బేరాలకు వచ్చిరి.

నేను మనమిత్రము రష్యా యేమాత్రం జనకతగ్గి ధోరణిలోనేలేదు. ఎదురుదాడులు తీస్తున్నారు. జర్మనులు యిప్పుడు ఇటాలియనులకు వత్తాసి గావలసివచ్చింది. అమెరికా అయుధోత్పత్తి అద్భుతంగాఉంది. వారిసేనలు యుద్ధంలో దిగినవి. సర్వతోముఖవీక్షణం చేసిచూస్తే గత మహాసంగ్రామం నాలుగోసంవత్సరం ప్రారంభంలో కంటె యిప్పుడు భవిష్యత్తు చాలా ఆశాజనకంగా కనిపిస్తున్నది.

ఆయుధబలసమృద్ధి

యుద్ధంలో ఎప్పుడూగూడా ఎక్కడ అపజయాలు కలిగినవి, ఎక్కడ ఆశాభంగం కలిగింది అనే చూస్తూ శత్రుబలాన్ని విజయాన్ని ఎక్కువగా చూసేవారు వుంటారు. అట్లాగాకుండా శత్రువుకష్టాలు ఎటురం తిరిగిచూడటం మంచిది. మనబలం అమోఘంగావుంది. అమెరికా, రష్యా, చైనా మనపక్షానవున్నవి. ఓటికిక్రోడు హాలెండు, గ్రీసు, డెకోస్లోవేకియా, బెల్జియం, హాలండు నార్వే, ఫ్రాంసు చాలావరకు దక్షిణ అమెరికా దేశాలు ఎన్నో మనపక్షాన వుండి సామధూతినే ప్రకటిస్తున్నవి. ఉద్దండ ప్రతిభావంతులు వైర్యశాలులైన నాయకులు చర్చిలు, రూజవెల్టు, స్టాలిను, చాంకైషేకు మనకున్నారు. అన్ని విధముల ఆయుధసామగ్రి, ఓడలు, విమానాలు, టాంకులు దినదినం వృద్ధిఅవుతున్నవి. వీటితో విజయం నిశ్చయం. అంతేకాక మనం యేఆదర్శాలకోసం పోట్లాడుతున్నామో అవే ప్రోత్సాహాన్ని కలుగజేస్తున్నవి.

ఇకను మన శత్రువులవంక చూడాము. జర్మనీ బ్రహ్మాండంగా చేయగలప్రయత్నమంతా చేసింది. కొన్నివిజయాలు పొందింది. ఇప్పుడు తటపటగా ఉంది. ఎన్ని విజయాలు పొందినా వారికి శాంతి ఉండదు. ఏదేశంగాని వారు చేసే అబద్ధపు వాగ్దానాలకు వెదరింపులకు లొంగదు. ఆలోపేనియా హంగేరియావారు పాదాక్రాంతులుగా ఉన్నారు. ఇప్పుడు ఆసియాపరిధిద్దుకు విస్తరించేప్పటికి శత్రువు స్వదేశానికి దూరమై పోతున్నాడు. యూరోపులో జర్మనులంటే ద్వేషంపెరిగిపోతున్నది. జపానుకుగూడా చక్రంతిరిగింది. ఆవిద్యుద్విజయాల రోజులు అయిపోయినవి. ఆదేశం నౌకాబలము, విమాన బలముగూడా కరిగిపోవటం ప్రారంభించినది. ఆసియా నంతాచుట్టి పోటగోవలు కటబామనే కలలన్నీ వ్యర్థమైనవి. ఇట్లాగని మనం అప్రమత్తులమై ఉండలేము. మనం యేకదృష్టితో విజయానికే సంపూర్ణత్యాగాన్ని చేయటానికి సిద్ధంగా ఉండవలెను.

రాజకీయప్రతిష్టంభన నివారణ

మహమ్మదీయ వాణిజ్యసంఘ సూచన

బొంబాయి, సెప్టెంబరు 2:—

మహమ్మదీయ వాణిజ్యసంఘముయొక్క కార్యవర్గమువారు (ముస్లిమ్ ఛేంబర్ ఆఫ్ కామెర్సు అండ్ ఇండస్ట్రీ) నేడు సర్ సుల్తాన్ చినాయిగారి అధ్యక్షతను సమావేశమై దేశమునందలి రాజకీయ స్థితిగతుల విషయమై ఈ క్రింది తీర్మానము గావించిరి:—

"దేశములో వాణిజ్యము, వ్యాపారము ఆగిపోయినందుల కీసంఘమువారు అత్యంతము విచారించుచున్నారు. మహమ్మదీయ వర్తకులు శాంతిముగా నుండి తమ మామూలు పనులను నిర్వర్తించుకొనుచు, వాణిజ్యమునకును, పరిశ్రమాభివృద్ధికిని అంతరాయములకలిగించు ఉద్యమములలో సెంటిమాత్రము చేరరాదని ఈ సంఘమువారు కోరుచున్నారు. దేశమంతట నిరవిగా జరుగుచున్న దౌర్జన్య కార్యములకును, న్యాయవ్యతిరేక కార్యములకును ఈ సంఘమువారు దుఃఖించుచున్నారు. ఇట్టిపనులవలన భారతదేశ క్షేమమునకును, స్వాతంత్ర్యోద్యమమునకును చాల చెడుపుకలుగుచున్నది.

రాజకీయపార్టీలతో రాయబారములు ప్రారంభింపవలెను

"బాధ్యతా విరహితములును, ప్రభుత్వ వ్యతిరేకములును నగునపనుల నాపుటవసరమని ఈ సంఘమువారు గ్రహించుచు, నిర్బంధచర్యలవలంబించుటవల్లను, సాగించుటవల్లను ప్రజలకు విశ్వాసము కుదురదని తలచుచున్నారు. ప్రభుత్వమువారు ఉదారమగు సూచనగానించు టత్యావశ్యకము. ప్రస్తుత మేర్పడిన ప్రతిష్టంభనను తొలగించి, యుద్ధ ప్రయత్నములను ద్విగుణీకృతోత్సాహముతో కొనసాగించుటకుగాను భారతదేశమునందలి ముఖ్య రాజకీయపార్టీలతో రాయబారములు ప్రారంభింపవలెనని సభవారు ప్రభుత్వమువారినిందు మూలకముగా కోరుచున్నారు."

బొంబాయిలో అ. భా. ముస్లిమ్ వర్తకుల సభకై యేర్పాటులు చేయుటకుగాను సభవారొక ఉపసంఘము నేర్పరిచిరి.

కెంటుప్రభువు నిర్యాణమునకు సంతాపము

కెంటుప్రభువు మరణమునకు సంతాపము వెలిబుచ్చుచు సభవారొక తీర్మానము గావించిరి. (అ. ప్రె.)

వైస్రాయిగారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:—

ఒకటిరెండురోజులక్రిందట వైస్రాయిగారి ప్రాణమును తీయుటకు ప్రయత్నం జరిగినట్లు శత్రు రేడియో చెప్పిన కథ పద్ధతి అబద్ధమనియు, లేశమాత్రమైనను నిజంకాదనియు అధికారవిత్తాలు తెలుపబడుచున్నది. వైస్రాయిగారు యథాప్రకారం యీవారాల కార్యవర్గసభకు అధ్యక్షత వహించిరి. (అ. ప్రె.)

నూతన ప్రపంచమును నిర్మింపవలసినదియువకులు

మిత్రమండలి ఉద్యమము యువజనోద్యమము

ప్రపంచయువకులకు ప్రెసిడెంటు రూజవెల్టు ఉద్బోధము

వాషింగ్టను, సెప్టెంబరు 3:—

నేటి మధ్యాహ్నము అంతర్జాతీయ విద్యార్థి సమ్మేళనములో సుపన్యసించుచు ప్రెసిడెంటు రూజవెల్టు ఈ క్రిందివిధంగా చెప్పెను:—

మీ సమావేశమును గూర్చియు, ఈ సమయమున మీరు వినుచున్న ఉపన్యాసం గూర్చియు గత వారములో అక్షరాజ్యముల రేడియోలు అసత్యములను, ద్వేషపూరిత వాక్యములను వెలగ్రక్కినవి. నా ఉపన్యాసమును అక్షరాజ్యములలో వినపడనివ్వరని మన రేడియోస్టేషనుల వారూహించుచున్నారు. "అమెరికా యువకులకేమియు చేయలేదు; ఈ కారణముచేత రూజవెల్టు యువకులకు సందేశము పంపకలేదని పారిస్‌నందలి నాజీరేడియో చెప్పెను. లక్షమంది ఫ్రెంచి యువకుల మరణమునకు రూజవెల్టు కారణభూతుడగుటవల్ల ఈ ఉపన్యాసమునకు ఫ్రెంచియువకులు ముందుగానే అసమ్మతి తెలివిరని బర్లిన్ రేడియో తెలిపెను. అమెరికావారు నిర్వర్యులైరని నేనంగీకరించినట్లు టోకియో రేడియో తెలిపెను.

మిత్రమండలి ఉద్యమము యువజనోద్యమము

అక్షరాజ్యముల రేడియో విత్తి కోపావేశపూరితమైన వాక్యములు పల్కుటకు కారణము కనుగొనుట కష్టముకాదు. కపటోద్దేశముతో వారు అనేక సంవత్సరములనుండి యువకుల నుద్బోధించుచుండిరి. యువకులకు మేలుచేయగలవారు తామేనని వారు ప్రచారము చేయుచుండిరి. కాని నాజీలు, ఫాసిస్టులు, జపానువంటివి"మిలిటరిస్టులు"యువకులకు చేయగల ఉపకారమేమియు లేదని యిప్పుడు స్పష్టమైనది. మిత్రమండలి ఉద్యమమే యువజనోద్యమమని గూడ స్పష్టమైనది. రాబోవుతరమువారికి, తరువాతి తరములవారికి తారకమైనది మిత్రమండలివారి ఉద్యమమే. మిత్రమండలివారి ఉద్యమమువల్లనే ప్రపంచములో స్వాతంత్ర్యము, న్యాయము, గౌరవప్రదమగు వ్యవస్థ యేర్పడగలదు. అక్షరాజ్యములలో నేర్పడుచున్న యువజనసంస్థలు, యువకులు, యువకులకై యేర్పరుచుకొను సంస్థలుకావు ఈ సంస్థల స్వరూపమును హిట్లరు నిర్ణయించుచున్నాడు. అసత్యప్రచారము గావించి, బలవంతముగా యువకులను ఈ సంస్థలలో చేర్చుచున్నారు. అక్షరాజ్యములవారి వార్తాసాధనములలో ఏలోపాయువకులకు నమ్మకములేదు. ఫిన్లాండు, హంగరీ, బల్గేరియా, రుమేనియా, ఇటలీ మున్నగు దేశములలో 'క్విస్లింగులు' యువజనసంస్థల నేర్పరిచిరి. కూర్పురంగమున, అనగా రష్యాలో లక్షలకొలది యువకులను ఆహుతి చేయుటకే ఈ సంస్థలను అక్షరాజ్యములవారేర్పరుచుచున్నారు.' ఆసియాను ఆసియావారి కొప్పజెప్పెదనని జపానువారు బొంకుచున్నను, గ సంవత్సరములపైగా చీనాయువకులు జపానుతో హోరాహోరిగా పోరాడుచున్నారు. ప్రపంచమంతటిని బానిసప్రాయముగా చేయుట జపాను సంకల్పమని చీనావారికి బాగుగా తెలియును.

నూతన ప్రపంచమును నిర్మించువారు యువకులు

నూతన ప్రపంచమునకు రూపకల్పన గలవారు, నూతన ప్రపంచమునకు అభివృద్ధి చేకూర్చగలవారు యువజనులు, స్వతంత్రులను యువజనులు, యువతీమణులునైయున్నారు. ఈ భావము మనకు ఆనందము కలుగజేయుచున్నది. 29 దేశముల ప్రతినిధులు ఈ సభలో సమావేశమై యున్నారు. అనేక ఇతర దేశముల యువకుల అభిప్రాయముగూడ ఈ సభవారు ప్రకటించుచున్నారు. ఇతర దేశముల యువకులు యుద్ధములో మతోకలిసిపోయినకపోయినను, మన ఆశయములతో హృదయపూర్వకముగా సానుభూతించుచున్నారు. ప్రపంచములో శాంతిభద్రత లేర్పడవలెనని మనము కోరుచున్నట్లే వారును కోరుచున్నారు. తమ అభిప్రాయము ప్రకటించుహక్కు యువకుల కున్నదను భావము, ప్రభుత్వ వ్యవహారములలో యువకులు పాల్గొనవలెనను భావము మొదటి ప్రపంచ యుద్ధమునకు పూర్వము చాల కొద్దిమంది కుండెను. కాని ఆయుద్ధానంతరము మన మనోవిషయములు నేర్చుకొంటిమి. పెద్దలు తెలివితక్కువవారు కావచ్చును. యువకులు తెలివికలవారు కావచ్చును, ప్రతి యుద్ధములోను యుద్ధము చేయవలసినవారు, యుద్ధానంతరకష్టముల ననుభవింపవలసినవారు యువకులనుటమాత్రము సత్యం.

సైనికులకు సందేశము

అనేక దూరదేశములయందలి అమెరికా సైనికులు నామాట వినుచున్నారు. వారికి నేను యిందుమూలకముగా సందేశ మొసంగుచున్నాను. మీరే దేశములలో పోరాడినను, సాలములు దీవులలో పోరాడినను, రెడ్ సీలో పోరాడినను, ఫ్రాంసుతీరమున పోరాడినను, మీదేశము కొరకే పోరాడుచున్నారని గ్రహింపవలెను. ప్రస్తుతము, ఇకముందు మీయెడల మాకుగల బాధ్యతలను మేము సంపూర్ణముగా గ్రహించుచున్నాము.

నాల్గు స్వాతంత్ర్యములు

మన నాల్గు స్వాతంత్ర్యములను జూచి హేళనచేయువారు, అట్లాంటిక్ ఛార్టరును పరిహాసముచేయువారు యింకను మనలో కొందరు కలరు. వీరిసంఖ్య బహుస్వల్పము. కాని, వారు ధనికులు. తమ్మనుసరించువారు చాలమంది యున్నారను భ్రమ వీరు మన శత్రువులకు కలుగజేయుచున్నారు. ఈ అల్పుల మాటలను శత్రురేడియోలు, పత్రికలు సంతోషపూర్వకముగా నుల్లేఖించుచున్నవి. సుఖముగా మనము గమ్యస్థానము చేరజాలమను విషయమును మనము పూర్తిగా గ్రహించుచున్నాము. అధర్మమును యాపుమాపుటకు మనము పోరాడవలెను. మానవహక్కులను వాక్‌స్వాతంత్ర్యమును, మత స్వాతంత్ర్యమును, లేమిలేకుండుట, భయరాహిత్యమునను నాల్గు స్వాతంత్ర్యములను మన పిల్లలు నిరాటంకముగా ననుభవించులాగున చేయుటకు మనము పోరాడవలసియున్నది. ఈ ఆశయములకై మనము పోరాడినప్పుడే ఈ యుద్ధములో మనకు సంపూర్ణవిజయము కలుగును.

చైనాసేనల విజయము

లూసావోనుచైనీయులు పునరాక్రమించుట

కాంటనుకు 16 మైళ్ల దూరంలో చైనాసేనలు

కిన్వామీదకు నాంచంగుమీదకు చైనాసేనలు వచ్చుచున్నవి

చుంకింగు, సెప్టెంబరు 3:—

చైనాలోని క్వాంటంగు పరగణా ముఖ్యపట్టణమైన కాంటను రేపువరగము దక్షిణ చైనాలో కలదు. దానికి 35 మైళ్ల దూరంలో వాయవ్యంగా ఉన్నటువంటి బూనాలో అను పట్టణమును చైనాసేనలు తిరిగి పట్టుకొనెను. యిది మంచి ఆయువుపట్టువంటి ప్రదేశము. ఈ పట్టణములో చైనాసేనలు మంగళవారం నాడు ప్రవేశించెను. అక్కడ జరిగినపోరాటములో జపానుసేనలకు అపారనష్టము కలిగెను.

చికియాంగు రాష్ట్రంలో

చికియాంగు రాష్ట్రములోని కోస్తా విమానాశ్రయములనుండి యిదివరలో అమెరికను విమానాలు జపానుమీదకు జాడిసదలి టోకియోనగరంమీద బాంబులు వేసియుండెను. ఈ చికియాంగు రాష్ట్రమునకు కిన్వా ముఖ్యపట్టణము. ఈపట్టణము చుట్టుప్రక్కల వేలు పలి ప్రదేశాలలో యుద్ధం తీవ్రంగా జరుగుచున్నది. కిన్వాపట్టణం చైనాసేనలు త్వరలో ఆక్రమించగలవు.

క్వంసుటంగుపరగణా ముఖ్యపట్టణమైన క్వాంటనుకు 16మైళ్లదూరములో చైనాసేనలిప్పుడు చేరియున్నవి.

చికియాంగు రాష్ట్రములో చిన్వాంగు, ఆంగుకౌంగు, ఘూయా అను పట్టణములు, చైనావారిచే తిరిగి ఆక్రమింపబడెను. ఈ చైనాసేనలు లీఘాయానుండియు నంగ్యాంగు నుండియు ముందుకు సాగివచ్చుచున్నవి.

కియాంగ్సి పరగణా

కియాంగ్సి పరగణాకు ముఖ్యపట్టణమైన నాంచంగు నగర సమీపములోనికికూడా చైనాసేనలు వచ్చినవి. చైనాసేనల బలత్తిడి ఎక్కువగానున్నది.

చికియాంగు రాష్ట్ర ముఖ్యపట్టణమైన కిన్వాను జపానుసేనలు వదలుకున్నను కియాంగ్సిరాష్ట్ర ముఖ్యపట్టణమైన నాంచంగును మాత్రము జపానుసేనలు విడనాడక తీవ్రంగా ఎదిరించి పోరాడుననిపించుచున్నది.

కిన్వాపట్టణముమీదకు చైనాసేనలు దక్షిణమునుండియు తూర్పునుండియు వంకెత్రిప్పవచ్చునన్నవి. చైనాసేనలు ముందుకు చొచ్చుకొని వచ్చుచుండగా కిన్వాపట్టణములో పెద్ద మంటలు కన్పించుచున్నవి. ఆనగరంలో ఏవో తగులబెట్టబడుచున్నవని తెలియుచున్నది.

స్పెయిను విదేశాంగమంత్రి

సుసేరుగారి రాజీనామా

బర్లిన్, సెప్టెంబరు 3:—

స్పెయిను విదేశాంగమంత్రి సెనాన్ సుసేరుగారు తమపదవికి రాజీనామా నిచ్చారనిన్నీ ఆతని స్థానమున జనరలు జోర్డానా గారు నియమింపబడిరనిన్నీ జర్మను వార్తాసంఘము తెలుపుచున్నది.

అ దగ్గును, శైత్యమును మాన్పుకొనుడు

దీర్కాప గర్గించు దగ్గులు, శైత్యములు మీ సత్తువను బోగొట్టి, నుండె, ఊపిరితిత్తుల వ్యాధులకు దించుమ. అందుచే, క్రిమి సంహారిణి యగు పెప్సు బిళ్లలను వాడి ఆ దగ్గులను, శైత్యములను పోగొట్టుకొనుడు.

పెప్సు మీ నోటిలో కరిగి గొప్ప ఔషధసారముగా మారును. అది మీ ఉచ్ఛ్వాస, నిశ్వాసములతో ఊపిరితిత్తులలోనికి పోవును. ఈ విధముగా పెప్సు, గొంతు, రొమ్ము జబ్బులను పోగొట్టి, మంటను తగ్గించి, దగ్గులకు, శైత్యములకు, రొమ్ము పడిశమునకు, ఇన్‌ఫ్లుయంజాకును, అతిఘోరమైన నివారిణి యనిరుజువు చేయును. మందుల వర్తకులందరును పెప్సులుడ్డి ఒక్క రూపాయ వంతున అమ్ముదురు.



ఏజంట్లు:—
దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.
పెప్సువాడుడు.

PEPS
విషనివారకమను అక్షరాలు గలిగినవి.

పసిఫికు కౌన్సిలు

ఇండియా ప్రాముఖ్యతపై చర్చ

జపాను కార్యక్రమ సమీక్ష

వాషింగ్టను, సెప్టెంబరు 3:—

అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు రూజవెల్టుగారి అధ్యక్షతక్రింద నేడిక్కడ పసిఫికువారి కౌన్సిలుసభ జరిగింది. ఇండియాతో ప్రత్యేకించి గాను పరోక్షముగాను సంబంధము గల ప్రపంచసంఘర్షణను కెంచిన అన్ని సమస్యలను సరిచేయుటకు వీరు చర్చించారని హింసుబిలేఖకి ఆ పత్రికకు వ్రాసెను.

జపాను జర్మనీదేశాలవారు కలసి యిండియామీద దాడిచేసుటకు గల అవకాశములనుగురించి వీరు మిక్కిలి శ్రద్ధగా ఆలోచించారు.

వర్షాకాలము త్వరలోనే ముగియును. జపానువారు వెంటనే యిండియామీదికి యుద్ధమునకు రావచ్చునగుక దీనినిగురించి యిక్కడ యుద్ధవిధాన పరిజ్ఞాతలు చాలా శ్రద్ధగా నిరీక్షిస్తున్నారు.

ఇండియాను గురించి యీ సంఘ సభ్యులేమీ చెప్పలేదుగాని జపానువారు సైబేరియామీదికి యుద్ధమునకు జెట్టుటకు గల అవకాశమును గురించి చర్చ జరిగెనని సభ్యులు మిక్కిలి స్పష్టముగానే చెప్పారు. జపాను జర్మనీ సేనలు కలియుటకు యిండియా, సైబేరియా యిబి రెండును మార్గములుగా వున్నాయి.

"జపానువారు సైబేరియా మీదికి యుద్ధమునకు జెట్టుటకు చేస్తున్న యేర్పాటులు పూర్తికాగానే వారు సైబేరియామీదికే యుద్ధానికి వెళుతారు. దీని కెంతకాలము పడుతుందో యిప్పుడు చెప్పుట సాధ్యము కాదు" అని చీనాప్రభుత్వ ప్రతినిధి డాక్టరు సూంగుగారు చీనా విదేశమంత్రి చెప్పారు.

జపాను జర్మనీదేశాలవారు కలసియెడల పసిఫికు యుద్ధరంగమునకు ప్రాముఖ్యత చాలా అధికమవుతుందని యీ సభవారికి స్పష్టముగా తెలిసేవుంది. బ్రిటనుప్రభుత్వ ప్రతినిధి హాలిఫాక్సుప్రభువు ఇండియా మాజీ రాజప్రతినిధియైన ఇర్విన్‌ప్రభువు చెప్పాడు.

"జపానువారు యిండియామీదికి యుద్ధానికి బైలేదేరి లేనిదీ పోలమన్సు యుద్ధఫలితమువల్ల నిర్ధారణ అవుతుంది." అని జనరలు స్టిలువేలుగారు సూచించినందున సోలమన్సులోని స్థితినిగురించికూడా మీరు చాలా శ్రద్ధగా చర్చించారు. "సోలమన్సులో మిత్రమండలి విమానాలకంటె జపానువారి విమానాలే మిక్కిలి హెచ్చుగా వచ్చుటయైనాయని యీ సభలో రూజవెల్టుగారు చెప్పారు, "యిది చాలా ప్రోత్సాహకరముగా వుంది" అని హాలిఫాక్సుప్రభువు చెప్పాడు. కాని పోలమన్సులో యెక్కువ యుద్ధప్రాముఖ్యత గల దృష్ట్యభయము గురించి సభ్యులెవరున్ను వ్యాఖ్యానము చేయలేదు. జపానువారు మళ్లీ యెదురొచ్చే యెడల అది యెంత ప్రబలముగా వుండేదీన్నీ నిర్ధారణగా తెలిసేవరకు సాలమన్సు విజయమునకు అమెరికా దొరతనమువా కెక్కువ ప్రాముఖ్యత నీయరనిన్ని అన్నిప్రాయములు దర్శకులు వెల్లడించారు. ప్రభుత్వోద్యోగులు కానివారలలో జపానువారు ముందుగా యిండియామీదికి దాడిచేతారని కొందరున్ను సైబేరియామీదికే మొదట దాడిచేతారని మరికొందరున్ను చెప్పారు.

సైబీరియావైపు జపాను దండయాత్ర

అవకాశముగూర్చి చర్చ

వాషింగ్టన్, సెప్టెంబరు 2:—

ఈవారాశ్వేతభవనంలో జరిగిన పెసిఫికు కౌన్సిలుసభ సైబీరియాపై జపానుదండయాత్ర అవకాశముగూర్చి ముఖ్యముగా చర్చించెను.

సింగపూరు వైపుకు పంపిన జపానుసేనలు

నైరృతి పసిఫిక్కు ప్రాంతానికి యుద్ధశింపబడెను

చుంకింగు, సెప్టెంబరు 3:—

ఆగస్టుమాసం మధ్యలో 5 డివిజనుల జపానుసేన (డివిజను 1 కి 20 వేల సైనికులు) కొన్ని పీలపిందట టాంకింగు సింధుశాఖనుదాటి సింగపూరుద్వీపము పంపబడెను అని వైశాఖాలో కాబాళికారి యొకరు చెప్పెను. ఆజపానువేరలు బహుశః పసిఫిక్కు సముద్ర వైరృతి ప్రాంతముల కద్దోపంపబడినవైయుండును. ఆ వైరృత్యములో మోటారుశకట పటాలములు కూడా కలవు.

నోటీసు

ఇందుమూలమున ప్రజలకు తెలియ పరచునదేమనగా ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే శాఖవారితో యేర్పాటు చేసికొని, మద్రాసు రీజియనల్ కంట్రోలర్ ఆఫ్ రైల్వే ప్రయారిటీస్ ఆఫీసు ప్రస్తుతము తాత్కాలికముగా మద్రాసుపార్కు టౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే జనరల్ ఆఫీసులలో, 2-వ అంతస్తువందు నెలకొల్ప బడినది.

హెచ్. జి. కార్పెంటర్
రీజియనల్ కంట్రోలర్ ఆఫ్ రైల్వే ప్రయారిటీస్, మద్రాసు.

పెండరు నోటీసు

గ్రైండ్ పర్ చేజింగ్ ఆఫీసు, బెజవాడ.

బియ్యము సప్లయి చేయుటకుగాను సప్లయిదారు సుచ్చలతో పంపుకొనే పెండర్లు బెజవాడ గ్రెయిన్ పర్ చేజింగు ఆఫీసువారిచే 5-9-42 తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా తీసుకొనబడును.

సదరు పెండరులో యీ దిగువ నమోదు చేసిన విషయములు పూర్తిగా వ్రాయవలెను.

1. సప్లయిచేయబడు బియ్యము యొక్క వాడుక భాషలోని పేరు.

2. పెండరు అంగీకరించిన తక్షణమే సప్లయిదారు యెన్ని టన్నుల బియ్యము సప్లయి చేయగలిగినది.

3. సప్లయి చేయదలచిన బియ్యము మణుగు 1-కి ఖరీదు.

4. సప్లయిదారు చేర్చదలచిన రైల్వే స్టేషన్ పేరు.

ఇతర నిబంధనలకు బెజవాడ గ్రెయిన్ పర్ చేజింగు ఆఫీసులో కనుగొనవలెను.

(Sd) బి. మాధవరావు,
గ్రెయిన్ పర్ చేజింగు ఆఫీసరు, బెజవాడ.

కడుపు నొప్పి

బాధనుండి విమోచనము పొందుము

అజీర్ణముచే ఆవస్థపడుచుంటివా? భుజించిన ప్రతిసారి చెప్పరాని నొప్పి, ఆస్లాధికముచే వేదన, పుండు ఏర్పడునని దినులు, నిన్ను బాధ పెట్టుచున్నదా?

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ యీ బాధనుండి నిన్ను విముక్తునిగా నొనర్చును. ఏ విధముగా యిది ఆమ్లమును త్రుంచి, నొప్పి నివారించి, పుండుపడిన కడుపును నయముచేసి, పిత్తమును పోగొట్టి, జబ్బును ప్రతిహత మొనర్చునో చూడుము. ఆ పిదప తిను ఆహారము తృప్తికరముగ నుండుటయే గాక, మేలొనర్చును. ఆలస్యము అపాయ వృద్ధికి హేతువగును. కనుక వెంటనే మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్‌ను సంపాదింపుము.

సీసాలలోను మరియు ప్రత్యేకముగ చుట్టి యుంచబడిన మోతాదు పొట్లములు గల అట్ట పెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!

తక్కువరకపు అనుకరణీయములనుకొనకుడు. ప్రతి ప్యాకెట్ మీద నుండు ట్రేడ్ మార్కు యున్ను, ఆలెక్స్ సి. మెక్లీన్ సంతకమును గమనింపుము.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ శ్రావణ బ॥ దశమి
1942 సం॥ సెప్టెంబరు 5 శనివారం

శ॥ ద ప 2-5 అరు ప 11-46 వర్జ్యం లేదు.

బ॥ ఏకాదశి సెప్టెంబరు 6 ఆదివారం

ఉ॥ ఏ పా 4-4 పున రా 7-17 వర్జ్యం ఉ 6-1 మొ 7-47 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ సెప్టెంబరు 4 తేది శుక్రవారము

సింహళ - భారతసంబంధములు

సింహళమునకు వలసపోవు కార్మికులపై నిషేధమును తాత్కాలికముగ నడలించుచు, భారత ప్రభుత్వమువారు గావించిన ప్రకటన భారతీయులస్థితిని మరింత దుర్బలమొనర్చునని అంగీకరింపతప్పదు. అదేశమునందలి భారతీయ కార్మికులకు పౌరస్వత్వముల తొలగించుచును, ఉద్యోగములందున్న భారతీయులను పనులనుండి తొలగించి ఈ దేశమునకు పంపివేయుచును సింహళప్రభుత్వమువారపుడు గావించిన చట్టములకు అనమ్మతిని తెలుపుటకుగాను, భారతప్రభుత్వమువారు మూడు వత్సరముల క్రింద నీ నిషేధముల ప్రకటించిరి. ఆనిషేధము ప్రకారము, ఈ దేశమునుండి వ్యవసాయక పాటకజనులు గాని, ఇతర కార్మికులుగాని, సింహళమునకు వలసపోవుటకు వీలులేదు. అప్పటినుండియు, తిరిగి వెళ్లవీలుండదను భయముచే సింహళమునందున్న భారతీయ కార్మికులు ఇండియాకు తిరిగివచ్చుటకు గూడ మానుకొనిరి. ఆ యుత్తరువును మార్చుచు భారతప్రభుత్వమువారిపుడు గావించిన ప్రకటనవలన, సింహళమునుండి వచ్చిన భారతీయ కార్మికులు, తిరిగి సింహళము వెళ్లుటకు భారత ప్రభుత్వమువారి ఆటంక ముండదు.

భారత-సింహళదేశములు తమ వివాదముల పరిష్కరించుకొని, ఉభయుల అంగీకారముపై నిట్టి ప్రకటన గావింపబడిన యెడల, సంతసింపదగినదే యనుటకు సందియము లేదు. కాని, అటుల జరుగలేదు. ఆ వివాదముల పరిష్కారమును గురించి ఎట్టి సంప్రదింపులును జరుగలేదనియు, భారతప్రభుత్వమువారిట్టి ఉత్తరువును గావించినవిషయము, పత్రికలయందు చూచినతరువాత గాని తనకు తెలియదనియు, సింహళ గవర్నరుకుగూడ అంతకుపూర్వము దెలియదనియు, సింహళప్రభుత్వ మంత్రియగు డి. ఎస్. సేనానాయక్ గారు వెల్లడించిరి. సింహళప్రభుత్వమువారి అంగీకారము పొందకుండ భారతప్రభుత్వము వారు తమంతటదాముగ నిట్టి ప్రకటనను గావించుట చాల ఆశ్చర్యమును కొల్పకమానదు. ఏలనగా,— ఈ కార్మికులు భారతదేశమునుండి తిరిగి సింహళమునకు జనవలెనని యెడల ఒక్క భారతప్రభుత్వము వారి అనుమతి చాలదు. వారిని దేశములోనికి రానిచ్చుటకు సింహళ ప్రభుత్వము గూడ అనుమతి నొసగవలెను. అట్టి అనుమతిని నిరాకరించునో — భారత ప్రభుత్వమువారి యుత్తరువును సమ్ముకొని ఈ దేశమునకు వచ్చు కార్మికులు తిరిగి వెళ్లుటకు వీలులేక అల్లాడవలసివచ్చును. సింహళప్రభుత్వమున కట్టి యుద్దేశము లేదని తలంచుటకు వీలులేదు. సేనానాయక్ గారు, సింహళశాసనసభయం దీవిషయమై సమాధానమొసగుచు "మా అంగీకారము నందకుండ, భారతప్రభుత్వమువారిట్టిచర్యను తీసుకొనిరి. దీనివలన కొన్ని కొత్త సమస్యలేర్పడవచ్చును. అట్టిసమస్య లేర్పడుసెడల మనము తగు చర్య గైకొనవలసి యుండును." అని హెచ్చరించెను. దీనినిబట్టి, సింహళమునుండి భారతదేశమునకు వచ్చు కార్మికులు తిరిగి సింహళమునకు రాకుండ నిషేధముల విధించుటకు సింహళ మంత్రివర్గ ముద్దేశించుచున్న దని యూహించుట తప్పుగాదు. దీని వలన, సింహళమునందలి భారతీయులజనాభాను చాలవరకు తగ్గించుకొనుటకు మంచి యవకాశ మేర్పడును. సింహళ ప్రభుత్వము దాని నుపయోగించుకొనుటకేమాత్రమును సంశయించదు.

ప్రభుత్వమువారు తమ ప్రకటనయందు, సింహళమున తిరిగి పనులు దొరకునో దొరకవో యను అనుమానముచే తాము మొదట నీ నిషేధమును విధించితిమనియు, భారతీయ కార్మికు లందరచట యుద్ధపరిశ్రమలయందే పని చేయుచుండుటచే ప్రస్తుత మాదేశమునుండి తిరిగివచ్చి వెళ్లువారికి పని లభింపదను అనుమానే ముండనక్కరలేదనియు, కనుక నీ నిషేధము నింకను అమలునం దుంచుట అనవసరమగుటచే నిపుడు సడలించుచుంటి మనియు దెలిపిరి. మాకు దెలిసినంతవరకు, సింహళ ప్రభుత్వ వైఖరియెడల అసమ్మతిని దెలుపుటకును, వారిపై ఒత్తిడి కల్గించుటకును అపుడానిషేధము ప్రారంభింపబడెను గాని, తిరిగి వెళ్లు కార్మికులకు పనులు దొరకవను కారణముచే గాదు. ఆ నిషేధము నీ విధముగ సడలించుటవలన, సింహళ ప్రభుత్వమును న్యాయపథమునకు దింపుటకు గల ఆ కాస్త ఆయుధమును గూడ భారత ప్రభుత్వము వదలుకొనినది. సింహళమునందలి భారతీయకార్మికులైనను ఈప్రకటనను పురస్కరించుకొని ఈ దేశమునకు ఎక్కువ మంది తిరిగి వచ్చెదరనుటకుగూడ వీలులేదు. ఆ కార్మికులు ఇంతవరకును స్వదేశమునకు రాకపోవుటకు—భారతప్రభుత్వమువారు తిరిగి రానీయరను భయమొక్కటియే కారణముగాదు. తమరాకను సింహళప్రభుత్వముగూడ అడ్డగించునను భయముగూడ వారికి లేకపోలేదు. ఆభయ మింకను నిలిచియే యున్నది.

సింహళప్రభుత్వమునుండి ఏవిధమగు హామీని పొందకుండ భారతప్రభుత్వమువారీ నిషేధము నేల సడలింపవలసివచ్చెనో దుర్గ్రహ్యముగ నున్నది. ఈస్థితిలో ప్రభుత్వమువారు వెంటనే ఈ విషయమై వివరముల నన్నిటిని ప్రకటించిననే తప్ప, ప్రజలయందు అపోహలు వ్యాపించుటయే గాక, కార్మికులకు తమ భవిష్యత్తును గురించి, ఆందోళన యధిక మగును. సింహళ—భారత వివాదములయందు భారతదేశపు స్థితి మరింత దుర్బలమగును. భారతీయులపై కొత్తనిషేధముల విధించి అవమానించుటకు సింహళప్రభుత్వమున కింకొకయవకాశము నొసగినవారమయ్యెదరు.

హిందూ మహాసభ నిర్ణయము

ఇతరపార్టీలవారి తోడ్పాటుకు ప్రయత్నము

ఢిల్లీ, సెప్టెంబరు 3:—

భారత హిందూమహాసభ కార్యసంఘమువారిచే యెన్నుకోబడిన ఉప సంఘములో సభ్యులుగావున్న యేడుగురు నాయకులున్ను సంతకములు చేసి నిన్నుజాతి సంఘము, ముస్లింలీగు, సిక్కు సంఘము, క్రైస్తవ సంఘము మొదలైన అన్నిపార్టీలనాయకులకున్ను యీలాగు పుత్తములను పంపారు.

"ప్రభుత్వాధికారమును ప్రజలకు వశపరుచుటకు బ్రిటను దొరతనమువా రంగీకరిస్తారా లేదా? అనే సంగతి ముందుగా తేలవలెను. వారంగీకరించక పోతే అవస్థంభనము తొలగదు. యుద్ధము ముగిసేవరకు యిండియాలో తాత్కాలికముగా జాతీయ ప్రభుత్వము నేర్పరుచుటకుకూడా వీలుండదు. యుద్ధము ముగిసినతరువాత యిండియాకు స్వాతంత్ర్యము లభిస్తుందని బ్రిటను దొరతనమువారు ప్రకటింపున్నంతే మాత్రమున ప్రజలకు సంతృప్తి కలుగదు. క్రిప్స్ గారు వెనుకనే యీలాగు వాగ్దానము చేశారుగాని దానితో యిండియాలో ముఖ్యమైన పార్టీలవారు తృప్తిపొందలేదు. ప్రభుత్వాధికారమును నేడే భారతీయులకు వశపరచవలెను. యుద్ధములో జయముకలుగుటకు తగినరీతిగా దేశములో యుద్ధసన్నాహములన్నీ మిక్కిలి హెచ్చుగా జరుగుటకు తగిన యేర్పాటులను చేయవచ్చును. ఇండియాలో వెంటనే జాతీయ ప్రభుత్వ మేర్పడవలెను. దేశరక్షణమునిమిత్తము యిండియాలోనిప్రజలలో, సేనలలో చేరుటకు అర్హులైన వారినందరిని వెంటనే సేనలలో చేర్చవలెను. సమస్తసామగ్రులను సిద్ధపరచవలెను.

దేశములో తాత్కాలికముగా జాతీయ ప్రభుత్వమేర్పడుటకు దొరతనమువారున్ను అన్నిపార్టీలవారున్ను నిష్కపటముగా దీక్షతో పనిచేసెయెడల దేశములో యికప్పుడేర్పడిన అవస్థంభనముకూడా తొలగనుండి.

భారతదేశమునకు తగిన రాజ్యాంగవిధానమును సిద్ధపరచవలసివచ్చినప్పుడు ముందుగా చాలా ముఖ్యములైన సమస్యలను పరిష్కరించకతప్పదు. ఈ పని యుద్ధానంతరము జరుగవలెను. వీటినిగురించి యిప్పుడాలోచించవలెనని యేపార్టీవారున్ను పట్టుపట్టగూడదు.

ఇండియాలో ముఖ్యమైన అన్నిపార్టీలవారున్ను యేకగ్రీవముగా కోరినయెడల బ్రిటను దొరతనమువారు లొంగితీరుతారు. వారు మనతో గౌరవప్రదమైన ఒడంబడిక చేసుకొనితీరవలసిన స్థితి యేర్పడుతుంది. అన్నిరాష్ట్రీలవారున్ను యేకముఖముగా బ్రిటిషు దొరతనమువారిని కోరుటలో మీరు మాకు సహాయముచేయగోరుతాము. మీరు దీనిని గురించి శ్రద్ధగా ఆలోచించవలెను. మీరు దీనిని బలపరచవలెను. దీనిని గురించి మీ అభిప్రాయమును వెంటనే మాకు తెలియజేయవలెను-అని మేము కోరుచున్నాము.

ఈవుత్తరము ప్రముఖులను సి. రాజగోపాలాచారి, కె. ఎం. మున్షీ, బి. జి. దేశాయి, శిన్నా, సర్ తేజబహాదరు సప్రూ గార్లు మొదలైన 31 మంది నాయకులను పంపారని తెలిసింది.

కె. ఎం. మున్షీగారు బలపరుచుట

ఈ లేఖను గురించి కే ఎం. మున్షీ గారు అహమదాబాదునుంచి నేడు యీలాగు ఒక ప్రకటన చేశారు.

"భారత హిందూమహాసభా కార్యసంఘమువారిప్పుడు చాలా ధైర్యముగా పనిచేసినందుకు నేను వారిని మనఃపూర్వకముగా ప్రశంసిస్తున్నాను. భారతదేశమునకు న్యాయముగా కలుగవలసిన స్వాతంత్ర్యమును దేశమునకు లభించకుండా చేయుటకు చేయబడుతున్న ప్రయత్నములు కొనసాగకుండా చేయుట కిప్పుడు యిండియాలో దేశాభిమానము గల అన్నిపార్టీలవారున్ను కలసి నాలా ధైర్యముగా పనిచేయవలెను. మహాసభ కార్యసంఘమువారు స్థిరముగా నిలబడి చాలా మరుకుగా పనిచేస్తారని నేను నమ్ముకున్నాను. (అ. ప్రె.)

జంతుహింసా చట్టం సవరణ

జంతుహింసా నివారణ సంఘంయొక్క ఏజెంటులు వారంటులేకుండానే జంతుహింసానేరం చేయువారిని అరెస్టుచేయుటకు అధికారమిచ్చునట్టి సవరణచట్టములకు గవర్నరుగారు అనుమతించిరి. మదరాసు సిటీ పోలీసుచట్టము ప్రకారము నూనెన్నుఆట్ట జంతుహింసా నివారణ చట్టములు యీసందర్భమున సవరించబడినవి.

ఈజిప్టులో క్వాట్టారావద్ద యుద్ధం

ఉపసంహరింపబడిన బ్రిటిష్ సేనకు నష్టం కలుగలేదు

టోబ్రూకుమీద బ్రిటిష్ విమానదాడి

కెయిరో, సెప్టెంబరు 4:—

దక్షిణరంగంలో బ్రిటిషువారు మాటు పెట్టిన మందుగనుల ప్రాంతానికి కొంచెం ఉత్తరంగా ఉన్న క్వాట్టారా పల్లపుభూమివద్ద జర్మనుటాంకు దళమొకటి పెద్దది ముందుకు దండెత్తివచ్చెను. ఇటాలియను కాల్బలము కూడా వచ్చెను. బ్రిటిషుసైన్యము 5 గంటలసేపు ఎదిరించి పోరాడెను. కాని, ఎప్పుడైతే, బ్రిటిషుసేన నలుప్రక్కల శత్రువులచేత ముట్టడింపబడునని తోచెనో అప్పుడు వెంటనే బ్రిటిషుసేన వెనుకకుపోయెను. చిందరవందరగా కాకుండా కట్టుదిట్టంగా వెనుకకు మరలుటవల్ల బ్రిటిషుసేనలో జననష్టమేమియు కలుగలేదు. ఇద్దరు మాత్రం మరణించిరి. ఒక్క మోటారులారీ కూడా బ్రిటిషువారిది నష్టముకాలేదు. కొన్ని జర్మనుటాంకులు ముందుకు చొచ్చుకొని మందుగనులు మాటుపెట్టిన ప్రదేశాలకు రాగల్గెను.

దక్షిణరంగంలో బ్రిటిషువారి 8 వసైన్యం కలదు. ఈ సైన్యంలో ఆంగ్లేయ సోల్జరులే ఎక్కువగా ఉన్నారు.

రూవిసాటు పర్వతశ్రేణివరకు కూడా జర్మనులు వచ్చిరి

మధ్యరంగములో జర్మను మోటారు సైనికదళములు రూవిసాటు పర్వతశ్రేణి పైపునకు కొంతదూరం ముందుకు వచ్చిరి.

హిట్లరుయొక్క ఆఫ్రికానేన యావత్తు పోరాడుచున్నది

సోమవారంనాడు జర్మనుసేనలు విజృంభించి పోరాటము సాగించినప్పుడు హిట్లరుయొక్క ఆఫ్రికానేన యావత్తు రణరంగములోనికి రప్పింపబడెను. జర్మనులు హిమిమాట్‌వద్ద తీవ్రంగా పోరాడిరి. బ్రిటిషు సేనలు మాటుపెట్టిన మందుగనులను దాటి యీశాన్యంవైపుకు రాగల్గిరి. సాయంకాలం 5 గంటలకు జర్మనుసేనలు బ్రిటిషుసైనిక శ్రేణిని భేదించుకొని ముందుకువచ్చుచుండెను. ఆరాత్రి తిరిగి యుద్ధం చెయ్యలేదు. కాని సోమవారంరాత్రి జర్మను సైనిక మకాముమీద బ్రిటిషు విమానాలు బాంబులు వేసి వారి మోటారుశకటములను చాలా నాశనం చేసెను.

తిరిగి మంగళవారం ఆఫ్రికా సైన్యముతో జర్మనులు ముందుకు చొచ్చుకొని వచ్చుచుండిరి. అప్పుడు బ్రిటిషుసేనలు ఎదిరించి జర్మనులను వెనుకకు తరుమగల్గెను. మంగళవారంరాత్రి తిరిగి జర్మనుసేన అక్కడనే మకాముచేసెను. యుద్ధం చెయ్యలేదు. బ్రిటిషు విమానాలుమాత్రం శత్రువులమకాములమీద బాంబులను వేసెను.

దక్షిణరంగంలో మంగళవారం నాడంతయును హిమిమాట్‌కున్ను రూవీసాటు పర్వతశ్రేణికిన్ని మధ్య యుద్ధము జరిగెను.

సోమవారం రాత్రి ఉత్తరరంగంలో బ్రిటిషుపటాలము ఒక శత్రు మకాముమీదపడం డెత్తిపోయి, అచట చాలామంది జర్మనులను ఖైదీలుగా పట్టుకొనెను.

బుధవారంనాడు యుద్ధం విశేషంగా ఏమీ జరుగలేదు. కాని, బ్రిటిషు ఫిరంగులు ఎక్కువగా శత్రువులపై కాల్చబడెను. బ్రిటిషు విమానాలు కూడా ఎక్కువగా బాంబులు వేసెను. హిమిమాటు, రూవిసాటు ప్రాంతంలో ఉన్న శత్రుసైన్యాల మోటారు శకటములు నాశనం చేయబడెను.

టోబ్రూకువైదాడి

మంగళవారం రాత్రి టూబ్రూకు మీద బ్రిటిషు విమానాలు దాడివడలి బాంబులను వేసెను. శత్రువిమానాలతో పోరాటంకూడా జరిగెను. అప్పుడు 6 శత్రు బాంబు విమానాలు 9 శత్రు పోరాట విమానాలు పడగొట్టబడెను.

శత్రువావైపు బాంబులు

మంగళవారం రాత్రి మధ్యధరా సముద్రమందు సైలెనీషియను కోస్తావద్ద ఒక శత్రు వర్తకనావకన్పించగా దానిమీద బ్రిటిషువిమానం టార్పెడో ప్రయోగించెను. బుధవారంనాడు మరికొన్ని శత్రునావలపై బ్రిటిషువిమానాలు దాడి పల్పెను.

ఎల్ దాబా మీద విమానదాడి

ఎల్ దాబామీద బుధవారంరాత్రి బ్రిటిషు విమానాలు బాంబులు వేసెను.

మధ్యధరా సముద్రములో ఒక శత్రు నౌకాముఖా కన్పించగా దానిమీద అమెరికను విమానాలు దాడిసల్పెను. ఒక వర్తకనావకు నూటిగా దెబ్బతగిలెను. మిగిలిన వానికి సూటిగా తగులలేదు.

కాండియా చేవుమీదకూడా బాంబులు వేయబడెను.

క్రొత్తరాజప్రతినిధి

ఆండర్సన్, బట్లరుగారలకు కల అవకాశము

సర్ సి. పి. స్థానే యెవరు?

(ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:—

భారత రాజప్రతినిధి పదవి విషయమై ఈ మాసాంతమున ప్రకటన జరుగవచ్చునని నాకు తెలియుచున్నది.

క్రొత్త రాజప్రతినిధిపదవికి సర్ జాన్ ఆండర్సన్, ఆర్. ఏ. బట్లరుగారి పేర్లు విచారణలోనున్నవని కడపటి వార్తలవలన తెలియుచున్నది.

ఇన్‌ఫర్మేషను శాఖాసభ్యత్వము

ఇన్‌ఫర్మేషను శాఖసభ్యుని నియమించు విషయమున యింకను నిర్ణయముజరిగినట్లు లేదు. ఈ సందర్భములో 2 సూచనలున్నట్లు ఢిల్లీ సంభాషణలవలన తెలియుచున్నది. (1) రాజప్రతినిధి కౌన్సిలులో సభ్యులందరు భారతీయులుగానే యుండుటకిప్పుడు జరుగుచున్న ప్రయత్నములు సఫలమై హోం మెంబరుపదవి గూడ అనధికారియగు భారతీయునికే సంక్రమించుచో ఇన్‌ఫర్మేషను శాఖను హోం డిపార్టుమెంటులో కలిపి వేయవచ్చును. ప్రస్తుత స్థితి విపరీతముగా నున్నది. నామకార్థము పత్రికలు ఇన్‌ఫర్మేషను శాఖ క్రిందనున్నను, పత్రికలకు సంబంధించిన ముఖ్యవిషయములన్నిటిని నిజముగా హోం డిపార్టువారే నిర్ణయించుచున్నారు. ఈ రెండు శాఖలు ఒక్కటై, అనధికారియగు భారతీయు డీశాఖకు నియమింపబడుచో, ఈ వైపరీత్యము తొలగిపోవును (2) లా మెంబరు, ఖండాంతరశాఖ సభ్యులవంటివారికి పరిపాలనా సంబంధమగు పని చాల కొద్దిగా నుండుటచే వీరిలో నెవ్వనినైనను ఇన్‌ఫర్మేషనుశాఖకు నియమింపవచ్చుననునది రెండవ సూచన. భారతశాసనసభయందలి అనధికార సభ్యులకు రాజప్రతినిధి కౌన్సిలులో రెండు స్థానములు మాత్రమే లభించియుండుటచే యిప్పు డేర్పడిన ఖాళీలో మరియొక భారతశాసనసభ్యుని నియమింపవలెనని భారతశాసన సభ యందలి అనధికారసభ్యులు కోరుచున్నారు.

కలకత్తా మెయిలు

మదరాసు, సెప్టెం 4:—

కలకత్తా మెయిలు యీనాళ ఉదయం 40 నిమిషములసేపు బొంబాయి మెయిలు మూడుగంటల 20 నిమిషములసేపు ఆలస్యముగా చెన్నపురికి వచ్చెను.

గురువారం యుద్ధంలేదు

కెయిరో, సెప్టెంబరు 3:—

నేడు గురువారంనాడు యుద్ధమేమియు జరుగలేదు. కెయిరోకున్నూ, ఆలెగ్జాండ్రియాకున్నూ మధ్య నేటిమధ్యాహ్నం ఒక ఇటాలియను విమానం ఎగురుచుండగా బర్గు ఎల్ అరబ్ అను ప్రదేశానికి దక్షిణంగా 50 మైళ్లదూరంలో ఆ విమానం పడగొట్టబడెను.

కెయిరోవైశత్రు విమానదాడి

కెయిరో, సెప్టెంబరు 2:—

కెయిరో నగరంమీద గత రాత్రి శత్రు విమానదాడి జరిగెను. 5గురు మరణించిరి. 30 మంది గాయపడిరి, అని అధికారిత్యా ప్రకటింపబడెను.

హైఫామీద శత్రువిమానదాడి

హైఫా, సెప్టెంబరు 4:—

పాలస్తీనులోని హైఫా నగరంమీద నేడు దయం శత్రు విమానాలు బాంబులు వేసెను. ఆస్తి నష్టమత్యల్పము. జనహాని లేనేలేదు.

వెండెలువిల్కీ కెయిరో చేరెను

కెయిరో, సెప్టెంబరు 2:—

నేడు మధ్యాహ్నం వెండెలువిల్కీగారు అమెరికానుండి కెయిరో నగరానికి విమానం మీదవచ్చిరి. ఈజిప్టులోని అమెరికను రాయబారియగు అలెగ్జాండరు కిర్కుగారు, బ్రిటిష్ రాయబారియగు కాస్టీగారు వారికి విమానాశ్రయంవద్ద స్వాగతమొసంగిరి. కొంచెంగా ప్రయాణపు బడలిక కెందియున్నారు

రూజువెల్టుగారు స్టాలినుకు లేఖ వ్రాసిరి

విల్కీగారు పత్రికా ప్రతినిధులతో ఇట్లు చెప్పిరి.

మనము త్వరలో నేజయించగలము. ప్రెసిడెంటు రూజువెల్టుగారు స్టాలినుగారికి ఒక లేఖవ్రాసిరి. దానిని నేను రష్యాకు తీసికొని పోవుచున్నాను. అచటి నుండి చైనాకువెళ్లి చియాంగుకైషేకుగారితో మాట్లాడెదను.

ద్వితీయ యుద్ధ రంగమును ఎక్కడ ఏవిధంగా ప్రారంభించవలెననే విషయము, సైనికవ్యవహార నిపుణులు నిర్ణయించవలసిన విషయమైయున్నది.

గతేమాసంలో శత్రు జలాంతర్గాములచే ముంచబడిన నావలకంటె, అధికసంఖ్యాకముగా అమెరికాలో కొత్తనావల నిర్మాణము సాగుచున్నవి.

మద్రాసు కళాశాలల విద్యార్థులు

హాజరుగానివారిగూర్చి ప్రభుత్వ ప్రకటన

చెన్నపురి, సెప్టెంబరు 4:—

తగిన కారణము లేనిదే విద్యార్థులు వెంటనే బడికిరానిచో, అట్టి ఖాళీపేర్లను హాజరు పట్టీనుంచి కొట్టివేయవలసిందిగ ప్రిన్సిపాళ్లకు మద్రాసు ప్రభుత్వమువారు ఉత్తర్వులు గావించిరి.

లయోలా కళాశాల విద్యార్థులు

లయోలా కాలేజి విద్యార్థులు అధిక సంఖ్యాకులు ఇవాళ బడికిపోలేదు. ప్రభుర్వ ప్రకటన ననుసరించి విద్యార్థులు త్వరలో క్లాసులకు హాజరు గావలెనని తల్లిదండ్రులు రమ్మనమన్న విద్యార్థులకు ఈటరం ఆఖరు పరకు సెలవు లివ్వబడు విషయము ఆలోచించి మంజూరు చేయబడుననియు, పరీక్షలకు కూర్చున్నచో విద్యార్థుల విషయము జాగ్రత్తగ ఆలోచింపబడుననియు, ప్రిన్సిపాల్ నోటీసు బోర్డులో ఒక ప్రకటనను వేసిరి. కాలేజివెలుపల పోలీసులు అచ్చటచ్చట కాపాలా యున్నారు.

మెడికల్ కాలేజి విద్యార్థులు

మద్రాస్ మెడికల్ కాలేజి విద్యార్థులు, విద్యార్థినులు ఇవాళ సమ్మెచేస్తున్నారు. స్టాన్లీ మెడికల్ కాలేజి విద్యార్థులు గూడా వీరితో చేరిరని తెలియుచున్నది.

ప్రెసిడెన్సీకాలేజికి సెలవు

లోగడ శుక్రవారంనాడు విద్యార్థులు హాజరుగానిచో హాజరుపట్టీనుండి పేర్లు కొట్టివేయబడునని ప్రిన్సిపాల్ ప్రకటించియుండెను.

ఇది చాల తీవ్రమైన విషయ మగుటవల్ల శుక్రవారం సెలవుఇచ్చి సోమవారం వరకు విద్యార్థులు ఆలోచించుటకు గడువు ఇచ్చుచుంటినని నోటీసు బోర్డులో ప్రిన్సిపాల్ నిన్న ఒక ప్రకటన వేసెను.

పచ్చయప్ప విద్యార్థులు బడిమానుట

చాలమంది పచ్చయప్పకళాశాల విద్యార్థులు తరగతులకు ఈవాళ హాజరుగాలేదు.

క్వీన్ మేరీస్ విద్యార్థినులు

క్వీన్ మేరీస్ కాళాశాల విద్యార్థినులు సగంపైగా బడికి హాజరుగాలేదు.

చెన్నరాష్ట్ర పరిస్థితి

మదరాసు, సెప్టెంబరు 4:—

మదరాసు ప్రభుత్వంవారు నిన్నటి రోజున యిట్లు ప్రకటించిరి:—

ఆగస్టు 31 వ తేదీన తిన్నవెల్లిజిల్లాలో ఒక కల్లుదుకాణం కాల్చివేయబడింది.

సెప్టెంబరు 1 వ తేదీన తూర్పుగోదావరి జిల్లాలో ఉప్పు ఫ్యాక్టరీవద్ద పికెటింగు చేసినవారు లాఠీచార్జిచే చెదరగొట్టబడిరి. ఇతరచోట్ల నెమ్మదిగనుంది. కోయంబత్తూరు జిల్లాలో మిల్లులన్ని తిరిగి పనిచేయుచున్నవి.

సెప్టెంబరు 4:—

నేడు చెప్పదగ్గవిశేషా లేమీలేవు. జిల్లామేజస్ట్రేటులు తమ జిల్లాలలో పరిస్థితులు మామూలు స్థితికి వచ్చుచున్నవని వ్రాసియున్నారు.

కలకత్తా పత్రికలు మళ్లి వెలువడుట

హెమెంద్రప్రసాదఘోషుగారి ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 3:—

కలకత్తా జాతీయ పత్రికల సంఘము అధ్యక్షుడు హెమెంద్ర ప్రసాదఘోషుగారు కిలాసు కక్ప్రకటన చేశారు.

బెంగాలు ప్రధానమంత్రిన్ని, భారత పత్రికల సంపాదకుల స్థాయిసంఘమువారున్ను కోరినందున బెంగాలులో నిలిపివేయబడిన పత్రికలన్నీ యిపుడు మళ్లీ వెలువడుతున్నాయి. ఆనందబజారు హిందూస్తాను స్టాండర్డు పత్రికల కార్యాలయములలో ప్రింటింగు డిపార్టుమెంటులలో కొన్ని మార్పులు జరుగుతున్నందున యీ రెండు పత్రికలున్ను యీనెల 6 వ తేదీని వెలువడుతాయి. (అ. ప్రె.)

కోటంరాజు రామారావుగారి అపీలు

అయోధ్య చీఫుకోర్టువారు శిక్షను ఖాయపరుచుట

లక్నో, సెప్టెంబరు 4:—

లక్నోలో నేమనలు హెరాల్డుపత్రిక సంపాదకుడు కోటంరాజు రామారావుగారికి లక్నోజిల్లా జడ్జి 6 నెలలు విడిక్షైదును, 750 రూపాయిలు జుర్మానాను వేశాడు. రామారావుగారు అయోధ్య చీఫుకోర్టులో అపీలుచేశారు. నేడు న్యాయమూర్తి చెన్నబ్బగారు తీర్పు చెబుతూ జిల్లాజడ్జి విధించిన శిక్షను ఖాయపరిచారు. (అ. ప్రె.)

ఉత్తరహిందూస్థానం పరిస్థితులు

గయాజిల్లాపై సాముదాయిక జరిమానా

అపరాధమొత్తం రూ 185000

పాట్నా, ఆగస్టు 31:— అనేకజిల్లాలలో పరిస్థితులు అభివృద్ధి గాంచుచున్నట్లు వార్తలు అందుచున్నప్పటికిని, పూర్వపు క్రమస్థితి సమీపంలోనే ఏర్పడునని యింతలో చెప్పుట కష్టమని నిన్న రాత్రి వెలువడిన పత్రికా ప్రకటన తెలుపుచున్నది.

గయాజిల్లాలో యీక్రింది ప్రాంతాలపై దినువకనుపరచిన మొత్తాలు సాముదాయిక జరిమానాక్రింద విధింపబడెను.

అర్వాల్ ప్రాంతం 1 లక్షరూపాయలు. దావూద్ నగరుప్రాంతం రూ35వేలు. నీమీ నగరుప్రాంతం రూ 50 వేలు.

బొంబాయి

బొంబాయి, సెప్టెంబర్ 2:— బొంబాయి రాష్ట్రమంతటను యీదినం (సెప్టెం 2) పరిస్థితులు నెమ్మదిగా నుండునట్లు బొంబాయి ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

నలుగురు విద్యార్థులు నిర్బంధింపబడుట

నగరమునను పొరుగుస్థలములలోను గల పలుకాలేజీలకు హైస్కూళ్లకు ఎక్కువ మంది విద్యార్థులు నేడు హాజరైరి. కొన్ని కళాశాలల ఎదుట విద్యార్థుల పికెటింగు మాత్రం జరిగెను. బళ్లకు వెళ్లకుండా విద్యార్థులను నిరోధించినందుకు జే. జే. ఆర్ట్సు స్కూలు విద్యార్థులను 4 గురిని పోలీసులు అరెస్టు చేసిరి.

అహ్మదాబాదు కార్మికుల ప్రదర్శనం

అహ్మదాబాదు, సెప్టెంబరు 2:— సుమారు 100 మంది కార్మికులు నాలుగు స్థానికమిల్లుల ఎదుట చేతి పనినైనా లేదా వేతనాలైనా యివ్వమని శాంతంగా ప్రదర్శనం గావించినట్లు జిల్లా మేజిస్ట్రేటు ఒక ప్రకటనలో తెలిపెను. మిల్లు కార్మికులు ఊరుదాటి వెళ్లుట యీపుడు పూర్తిగా ఆగిపోయినదనియు, కొందరు మిల్లు కార్మికులు తిరిగి పనికై వస్తున్నారనియు ఆ ప్రకటన తెలుపుచున్నది. చాలామిల్లులలో కొన్ని శాఖలందు పనివారు నిర్ణీతవేళలకంటె ఎక్కువగంటలు పనిచేయుచున్నారు.

నగరములో ఇంగ్లీషువులమీద నుండే జనాభా నెంబర్లను తుడిచివేసేందుకు కొత్తగా యీపుడు యత్నము గావింపబడుచున్నది. అట్టినెంబర్లు తుడిచివేయబడినయెడల వాటిని వెంటనే యింగ్లీషుజనులు తిరిగి మునుపటిలాగాపెట్టి అట్టిచర్యలు జరిగిన సమాచారమును పోలీసువారికి తెలుపవలెనని జిల్లామేజిస్ట్రేటు హెచ్చరించియున్నాడు. ప్రభుత్వమునకు విరోధమగు వాక్యాలు ప్రకటనలు యింగ్లీషోడలపై అంటించియుండిన యెడల వాటిని యజమానులు వెంటనే ఎత్తివేయవలెననికూడా కోరబడెను.

ఇందోరు

ఇందోరు, సెప్టెంబరు 2:— ఇందోరు సంస్థానపు ప్రచార శాఖాధికారి యిట్లు తంతి పంపుచున్నాడు.

కొన్నాళ్లనుండి పరిస్థితి నెమ్మదిగా నుండియు నిన్న మళ్లీ అల్లరులు జరిగెను. మిల్లుల పనివారు కర్రలు, బాకీలు, రాళ్లు యితర యినుప సాధనాలతో పోలీసులపైబడి కొట్టగా సమీపమునకు గుమిగిసి. జిల్లా మేజిస్ట్రేటుమీద పోలీసులమీద రాళ్లు రువ్విరి. అపుడు సంఘమును చెదరగొట్టుటకు తుపాకులు ప్రయోగించవలసివచ్చెను. 22 కాండ్లు తుపాకులు ప్రేల్చబడెను. గాయములు తగిలిన ముగ్గురిని ఆసుపత్రిలో చేర్చిరి. స్వల్పగాయాలు తగినిన మరి 8 మంది ఆసుపత్రిలో చికిత్సబడసినది. ఎవరూ చనిపోలేదు.

తపాలాపెట్టె తగులబెట్టినందుకు మూడేండ్లశిక్ష

కరాచి, సెప్టెంబరు 2:— ఒక తపాలాపెట్టెను నిప్పుపెట్టి తగులబెట్టిన నేరమునకై దేశరక్షణ నిబంధనల క్రింద రామ్సింగు అను నతనికి నగర మేజిస్ట్రేటు నేడు మూడేండ్లకఠినశిక్ష విధించెను.

కాంగ్రెసు కరపత్రాలు పంచినందుకు నిన్న ముగ్గురు అరెస్టుచేయబడిరి. మరొక మనిషి బహిరంగసభలో ఉపన్యసించినందుకు అరెస్టుచేయబడెను.

వర్ధాలో అరెస్టులు

వర్ధా, సెప్టెంబరు 2:— వర్ధా తాలూకా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ బాబాజీ మోఘేగారును, సింధి గ్రామ కాంగ్రెసువాదియును దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడిరి.

144 సెక్షను ఉత్తరువు అతిక్రమించినందుకు యిద్దరు మహిళాశ్రమ విద్యార్థినులు అరెస్టుచేయబడిరి. గత 15 రోజులలో ఎట్టి సంఘటనలు లేకుండా వర్ధాజిల్లా శాంతంగా నున్నది.

మెమెన్సింగులో ఆదాయపన్ను ఆఫీసుపై దాడి

మెమెన్సింగు, సెప్టెంబరు 1:— స్థానికకాలేజి, పాఠశాలల ఆగస్టు 31వ తేదీని మళ్లీ తెరువబడెనుగాని కొందరు విద్యార్థులు పాఠశాలలనుండి బయటికివచ్చి వీధులలో ఊరేగుచు కాంగ్రెసునినాదములను గావించిరి.

ఆదాయపన్ను ఆఫీసు, అమ్మకంపన్ను ఆఫీసు, కల్లంగడి గంజాఅంగడి మున్నగు వాటిని జనులు దాడిగావించి కొంత నష్టపరచిరి. అనేకులను పోలీసులు అరెస్టు చేసిరి.

ఈ సంఘటనలు జరిగినమీదట బహిరంగ ప్రదేశములందు 5 గురి కంటె ఎక్కువ మంది సమావేశము కారాదని 144 సెక్షను క్రింద ఉత్తరువు గావింపబడెను. ఈ ఉత్తరువు ఊరేగింపులనుకూడా నిషేధించెను రెండువారాలవరకు ఉత్తరువు అమలులో నుండును.

బెంగుళూరులో కాంగ్రెసు వాదులకు శిక్షలు

బెంగ్లూరు, సెప్టెంబర్ 2:— ఇటీవల అల్లరులు ప్రారంభమైనప్పటి నుండి మొదటి పర్యాయముగా యీవాళ బెంగ్లూరు నగర మేజిస్ట్రేటు ఇద్దరు కాంగ్రెసువాదులకు వారలు నిన్న సాయంత్రం ప్రభుత్వ ఉత్తరువు అతిక్రమించి బహిరంగ సభలో ఉపన్యసించిన నేరమునకు శిక్షలు విధించెను. ఒకవ్యక్తి 6 నెలలు రెండో వ్యక్తి ఒకనెల కఠినశిక్ష జరిమానాలతో విధింపబడిరి. (అ. ప్రె.)

శ్రీ బి. యస్. మూర్తిగారికి శిక్ష

1 సం॥ కఠినశిక్ష, రూ 100 జరిమానా

ఆంధ్రదేశమున అరెస్టులు-శిక్షలు

(మా విలేఖరులవద్దనుండి)

గుడివాడ, సెప్టెంబరు 3:— మాజీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి. యస్. మూర్తిగారికి గుడివాడ సబ్ డివిజనలు మేజిస్ట్రేటు మహ్మద్ గౌస్ సాహెబుగారు 1 సం॥ కఠినశిక్ష రూ 100 జరిమానా ప్రత్యామ్నాయంగా రెండునెలల శిక్ష విధించిరి.

గుడివాడవకీలు శ్రీ కే. యల్. నరసింహారావుగారికి 1 సం॥ కఠినశిక్ష, రూ 200 జరిమానాప్రత్యామ్నాయంగామరి రెండు నెలల శిక్ష విధింపబడెను. ఇద్దరికి 'ఏ' తరగతి సిఫారుసుచేయబడెను. బళ్లారి ఆలిపూరు జెయిలుకు వారిని గొనిపోయిరి.

శ్రీమతి జి. లక్ష్మీనరసమ్మకు 1 సం॥ శిక్ష, రూ 100 జరిమానా, ప్రత్యామ్నాయంగా 4 నెలల కఠినశిక్ష విధింపబడెను. మేజిస్ట్రేటు ఆమెను 'బి' తరగతిలో నుంచెను.

గుడివాడ టవును కాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ బి. చలపతిరావుగారికి 16 నెలల కఠినశిక్ష, రూ 400 జరిమానా ప్రత్యామ్నాయంగా మరి 4 నెలలు, శ్రీ ఐ. యస్. రామస్వామిగారికి 1 సం॥ కఠినశిక్ష జరిమానా రూ 200. అది చెల్లింపతప్పితే 2నెలలు, శ్రీ చిట్టా శ్రీమన్నారాయణమూర్తిగారికి 6 మాసాల కఠినశిక్ష రూ 100 జరిమానా, ప్రత్యామ్నాయం మరొకనెల, శ్రీ అల్లు వైద్యయ్యగారికి 6 నెల కఠినశిక్ష రూ 50 జరిమానా అది చెల్లింపతప్పితే మరొకనెల, శ్రీ బసవలింగాచారిగారికి 1 సం॥ కఠినశిక్ష రూ 100 జరిమానా ప్రత్యామ్నాయంగా మరి రెండు నెలలు శిక్షలు విధింపబడెను. అందరు జరిమానాలు చెల్లింప నిరాకరించిరి. వారందరిని ఆలిపూరుజెయిలు (బళ్లారి)కి తీసుకొనిపోయిరి. అందరికిని 'సి' తరగతి యివ్వబడెను. పైవారందరు దేశరక్షణ నిబంధనలక్రింద ఛార్జీచేయబడిరి. (స్వ. వి.)

మదరాసు శాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి అరెస్టు

బళ్లారి, సెప్టెంబరు 2:— మదరాసు శాసనసభ కాంగ్రెసుపార్టీ మాజీ కార్యదర్శి శ్రీ టేకూరి సుబ్రహ్మణ్యంగారిని, బళ్లారి సర్కిలుకాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. హెచ్. వెంకోబరావుగారిని దేశరక్షణనిబంధన 26 (1) క్రింద ఆక్షేపణీయమైన ప్రసంగాలు చేసిన నేరమునకై పోలీసులు యీదినం అరెస్టుచేసిరి. నిర్బంధంలో నుంచుటకు వారిని ఆలిపురం జెయిలుకు తీసుకొనిపోయిరి. (స్వ. వి.)

బెంగ్లూరు నగర మేజిస్ట్రేటు ఇద్దరు కాంగ్రెసువాదులకు వారలు నిన్న సాయంత్రం ప్రభుత్వ ఉత్తరువు అతిక్రమించి బహిరంగ సభలో ఉపన్యసించిన నేరమునకు శిక్షలు విధించెను. ఒకవ్యక్తి 6 నెలలు రెండో వ్యక్తి ఒకనెల కఠినశిక్ష జరిమానాలతో విధింపబడిరి. (అ. ప్రె.)

వినయాశ్రమంవారికి శిక్ష

తేనాలి, సెప్టెంబరు 2:— వినయాశ్రమంపత్యాగ్రహులు శ్రీ తత్త్వానందస్వామి, శ్రీ తుమ్మల బసవయ్య, శ్రీమతి తుమ్మల దుర్గాంబ, శ్రీమతి తుమ్మల సీతారామమ్మ, శ్రీమతి సుఖవాసి భ్రమరాంబ గార్లకు తేనాలిడిప్యూటీకలెక్టరు పి. శివశంకరంపిళ్లెగారు రేపల్లె పుకాములో ఇండియా డిఫెన్సుయాక్టు ప్రకారం ఒక్కొక్కరికి 15 మాసముల కఠినశిక్ష విధించుచు పి. క్లాసు నిచ్చుచు తీర్పుజెప్పిరి. పైవారిని తేనాలికి తీసికొనివచ్చి శ్రీ తత్త్వానందస్వామి, శ్రీ తుమ్మల బసవయ్య గార్లను రాజమండ్రి సెంట్రల్ జైలునకును, శ్రీమతి తుమ్మల దుర్గాంబ, శ్రీమతి తుమ్మల సీతారామమ్మ, శ్రీమతి సుఖవాసి భ్రమరాంబ గార్లను రాయవేలూరు జైలునకు బంపిరి.

తేనాలితాలూకా రావులూరి వాస్తవ్యులు చింతల సూర్యనారాయణగారిని తేనాలి పోలీసువారు అరెస్టుజేసి సబ్ జైలునందుంచిరి.

తేనాలిలో అరెస్టుజేయబడి గుంటూరు సబ్ జైలులో నుంచబడిన శ్రీ కల్లూరి చంద్రమౌళి (ఆలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యులు) శ్రీ శరణు రామస్వామిచౌదరి (ఆలిండియా కాంగ్రెసు కమిటీసభ్యులు) శ్రీ రావి సత్యనారాయణ చౌదరి (తేనాలి మునిసిపల్ వైర్మను ఆం॥ కాం॥ సభ్యులు) జనాబ్ మహమ్మదు ఇస్మాయిల్ సాహెబు శ్రీ చింతమనేని భావయ్యచౌదరి, శ్రీమోటుపల్లి బాబురావు (ఆంధ్ర ఇండస్ట్రియల్ బోర్డు సభ్యులు) గార్లను ఇండియా డిఫెన్సు యాక్టుక్రింద డిటెన్యూలుగా నేడు గుంటూరునుండి తీసికొనిరాబడి తేనాలిలో గ్రాండుట్రంకు ఎక్స్ప్రెసులో ఎక్కించి రాయవేలూరునకు తీసికొనిపోయిరి. అందరికిని బి. క్లాసు నొంగిరి.

తెనాలితాలూకాహైస్కూలు తెరువబడుట

తెనాలి తాలూకా హైస్కూలు తిరిగి నిన్నటిరోజు తెలువబడెను. సగము మంది విద్యార్థులు మాత్రమే స్కూలునకు హాజరైరి. మిగిలినవారు హాజరు కాలేదు.

గుంటూరు హిందూకాలేజీ విద్యార్థుల అరెస్టు

గుంటూరు హిందూ కాలేజీలో తెనాలి నుండి ప్రతినిత్యము గుంటూరునకు సీజను టికెట్టుపైవెళ్లి చదువుకొనుచున్న విద్యార్థులు శ్రీతాడేపల్లి వెంకట సుబ్రహ్మణ్యశర్మ (యల్. యెం. సీనియర్) (పెదవల్లి) శ్రీ వేదాంతం వెంకటకృష్ణశర్మ (కుంచవరం) యఫ్. యెం. సీనియర్ పెదవల్లి శ్రీ వేదాంతం వెంకట కృష్ణశర్మ (కుంచవరం) ఎఫ్. ఏ. జూనియర్ గార్లను తెనాలి రైల్వే పోలీసువారి రిపోర్టుపైని రిమాండిచ్చి తెనాలి సబ్ జైలునందుంచిరి.

బెజవాడ అరెస్టులు

సెప్టెంబరు 1:— మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి (రోలవెన్ను) అన్నే సూర్యనారాయణ (పుప్పలూరు) గుళ్లపల్లి లక్ష్మయ్య (గూడవల్లి) బొంది కోటీశ్వరరావు (తెన్నేరు) మరియుగుర్రనుఅరెస్టుచేసిరి. కంకిపాటివారి ముగ్గురను, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారిని నడిపివేసిరి. గుళ్లపల్లి లక్ష్మయ్య బొంది కోటీశ్వరరావుగార్లపైన 436 సెక్షను ఇండియన్ పీనల్ కోడ్డుక్రింద కేసుపెట్టిరని తెలియుచున్నది.

తిరువూరులో అరెస్టుచేసి తీసుకొని రాబడిన ముగురిపట్ల వెంకటప్పయ్యగారిని రిమాండునందు వుంచిరి. ఇదివరకు అరెస్టుచేసిన కాకాని వెంకటరత్నంగారిని వదలివేసిరి. మద్దాలి జగన్నాథంగారిని, బందరునుంచి తీసుకరాబడిన కొడాలి ఆంజనేయులు వల్లభనేని రామబ్రహ్మం, బ్రహ్మయ్యగార్లను రాయవెల్లూరు తీసుకవెళ్లిరని తెలియుచున్నది.

రేపల్లె కేసు విచారణ

సెప్టెంబరు 1:— శ్రీయుతులు కంకంసేని వెంకటరత్నం, వేజళ్ల వెంకటరత్నం, బదుగుపేత్రు, పొన్నపల్లి లక్ష్మీనారాయణగార్లు లోగడ రేపల్లెపోలీసువారిచే ఇండియా డిఫెన్సుయాక్టు 34 సెక్షన్ (6) బి. సి. ఇ. ఆఫ్ ఇండియా ఆక్టు క్రింద అరెస్టు చేయబడిరి. 31-8-42వ తేదీ కేసులను ఇచ్చట శ్రీ పి. శివశంకరంపిళ్లె డిప్యూటీ కలెక్టరుగారు విచారించిరి. ముద్దాయిలు విచారణ పెట్టుకొనిరి. కొంతవిచారణ అయినపిదప ముద్దాయిలపక్ష శ్రీ డిప్యూటీ కలెక్టరుగారు స్టేటుమెంట్సు తీసుకొని కేసును ది 5-9-42 కి వాయిదా వేసిరి.

నంద్యాల

సెప్టెంబరు 1:— అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ్యుడును, కర్నూలు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులును నగు శ్రీయుత పిడతల రంగారెడ్డిగారిని నిన్నరాత్రి గిద్దలూరుసందు, నంద్యాల పోలీసు అసిస్టెంటు డిప్యూటి సూపరింటెండెంటుగారు ఇండియా రక్షణ చట్టముక్రింద అరెస్టుగావించిరి.

శ్రీయుత రంగారెడ్డిగారిని నేటివువయసున నిదటికి బిచ్చియున్నారు.

రాజమండ్రి

సెప్టెంబరు 1:-18-8-42 వ తేదీని అరెస్టుకాబడిన శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారిపై కేసు నమోదుచేసి రాజమండ్రి జాయింటు మేజిస్ట్రేటుగారు విచారించి డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుక్రింద ఒక సంవత్సరము కఠినశిక్ష విధించిరి.

పెద్దాపురం

సెప్టెంబరు 1:— ఇదివరలో అరెస్టుకాబడి నిన్నటివరకు స్థానిక సబ్ జైలులో రిమాండు లోనున్న శ్రీ వెలిశాని అప్పారావు, (జగ్గంపేట పంచాయితీబోర్డు ప్రెసిడెంటు) యేచూరి సూర్యనారాయణమూర్తి (తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి) గెడ్డం కేశవ సోమయాజులు యం. ఏ. గార్లను స్థానికసబుడివిజనల్ మేజిస్ట్రేటు యస్. కృష్ణస్వామిపిళ్లెగారు దేశరక్షణ నిబంధనల చట్టము ననుసరించి తలో వకరెండుసంవత్సరములు కఠినశిక్ష విధించిరి. వారిని రాజమండ్రి సెంట్రల్ జైలునకు తీసుకొనిపోయిరి. అందరికి "సి" క్లాసు యిచ్చినారు.

ఏలూరు

సెప్టెంబరు 1:— చింతలపూడిలో అరెస్టు చేయబడిన శ్రీయుతులు గడ్డి విష్ణుమూర్తి, అబ్బిరెడ్డి వెంకట ముత్యాలరావుగార్లను, కొవ్వూరు సబుడివిజనలు మేజిస్ట్రేటుగారు తమ చింతలపూడి మకాంలో విచారించి, డిఫెన్సురూల్సు 38 (5) క్రింద నొక్కి యొక్క సంవత్సరము కఠినశిక్ష విధించి, 'బి' క్లాసు నొసంగిరి.

అనంతపురం

సెప్టెంబరు 2:- సాధనపత్రికా సంపాదకులు శ్రీ పి. రామాచార్యులుగారు, గడచిన 15 వ తేదీన డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టుచేయబడి సబ్ జైలులో నుంచబడియుండిరి. నిన్నటిదినం వారిని వేలూరు జైలుకు తీసుకొనిపోయిరి.

25-8-42 తేదీన కల్యాణదుర్గం తా॥ వెంకటాద్రిపల్లి రాసినేనిరెడ్డింగరప్పగారిని, కంబదూరు ఐ. ఓబయ్యగారిని డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టుచేసి అనంతపురం సబ్ జైలులో నుంచియున్నారు.

కాకినాడ

సెప్టెంబరు 2:— తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ కీర్తిపాటి దయానందరాజుగారిని నిన్నసాయంకాలము కాకినాడ కాంగ్రెసు ఆఫీసువద్ద డిఫెన్సు ఆఫ్ ఇండియా 129 రూలు క్రింద సర్కిలు ఇన్స్పెక్టరుగారు అరెస్టుచేసి రాజమండ్రి తీసికొనివెళ్లిరి.

ఆగస్టు 31 తేదిని చామర్లకోట పంచాయితీబోర్డు మీటింగు దేశనాయకుల అరెస్టులకు అసమ్మతి తెలియజేయుటకుగాను కార్యక్రమము జరపకుండా నిలుపుచేయబడెను. సభ వారమురోజులవరకు వాయిదాపడెను.

రాజోలుతాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆకుల బులిస్వామిగారిని 129 డి. ఓ. ఐ. రూల్సు క్రింద అరెస్టు చేసిరి. నాగుల్లంకలో తాడిచెట్లు కొట్టినందుకు 6 గురిని అరెస్టుచేసిరి.

కర్నూలుజిల్లాలో అరెస్టులు

కర్నూలు, సెప్టెంబరు 1:— నందికొట్కూరుతాలూకా కాంగ్రెసు సంఘసభ్యుడు జిల్లా కాంగ్రెసు సభ్యుడు నగు శ్రీ ఏ. స్వామిరెడ్డిగారిని ప్రాతకోటలో మొన్న పోలీసులు అరెస్టుచేసి కర్నూలు సబు జెయిలులో నుంచిరి.

కర్నూలులోను పోలీసులు నిన్న సాయంత్రం నాగోబిరావు అంగడిని, హనుమంతరావుగారి యింటిని సోదా చేసి పై రెండు స్థలాలనుండి అనేకజాతీయపతాకాలను పట్టుకొని పోయిరి.

నంద్యాల టవును కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఏ. వి. సుబ్బయ్యగారిని నిన్న అరెస్టు చేసిరి. కాంగ్రెసు వర్కరు శ్రీ నై. సుబ్బరాయుడుగారు కూడా మొన్నటి రోజున ఆక్షేపణీయమైన కరపత్రములను పంచినందుకు నంద్యాలలో అరెస్టు చేయబడిరి.

న్యాయవాదవృత్తి వదలుట

కర్నూలు జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు, కాంగ్రెసు ఉద్యమం పట్ల ప్రభుత్వనైఖరికి, నిర్బంధ విధానమునకు అసమ్మతి తెలుపుతూ తన న్యాయవృత్తి మానుచున్నట్లు యీవాళ ప్రకటించిరి. (స్వ. వి.)

పాలకొల్లు మునిసిపాలిటీల రద్దు

పాలకొల్లు, సెప్టెంబరు 3:— పాలకొల్లు మునిసిపలు సంఘం గత 12-8-42 వ తేదీ సభలో ఏ. ఐ. సి. సి. తీర్మానమును ఆమోదించి కాంగ్రెసు ఉద్యమం పట్ల ప్రభుత్వము సాగిస్తున్న నిర్బంధ విధానమును ఖండిస్తూ అసమ్మతిసూచకముగా మునిసిపలు స్కూళ్లను కార్యాలయములను 14-8-42 తేదీని మూయుటకు తీర్మానించెను ఇట్టి తీర్మానము పాలకొల్లు పురపాలక సంఘం చేయుటవల్ల ప్రజారక్షణ దేశరక్షణలకును శాంతిస్థాపనకును విరోధకరము నిర్బంధములు ఆమోదించిన ట్లగుచున్నదనియు, యుద్ధనిర్వహణ యత్నమునకు నిరోధకముగా నుండున్నదనియు ప్రభుత్వం తలచుటచేత, పాలకొల్లు మునిసిపలు సంఘమును 6 మాసాలవరకు రద్దుచేసి కొన్నిలను శ్రీ టి. డి. సూర్యనారాయణరావుగారిని అంతవరకు ప్రత్యేకోద్యోగిగా నియమించు ప్రభుత్వం నియమిస్తూ ఒకప్రకటన చేసిరి.

నిజమయిన స్వదేశీ

ఈ మీ దేశములో సుమారు పదిలక్షల ఎకరములలో పెరిగినది; మీ దేశీయులు దాదాపు పదిలక్షలమంది కాయకష్టముతో పండించి తయారుచేసినది! టీ నిజముగా స్వదేశీ వస్తువు. ఇప్పుడు టీ ఈ విశాల దేశములో నివసించు అనేక కోట్లమందికి - యువకులకు వృద్ధులకు, శ్రీమంతులకు, పేదలకు, అందరికిని-సర్వసామాన్యమయిన పానీయమయినది. మీ జాతీయ పానీయమును విడువకత్రాగుచుండుడు.

శుద్ధమయిన వేడినీరు. కొంచెము వేడిచేసిన శుద్ధమయిన పాత్ర. ఒక స్పూన్ టీ యొక్కక్కరికిన్ని మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలో వేసి బాగుగా మరుగుచున్న నీటిని వేయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలో పోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇండియన్ టీ

సర్వసామాన్య పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది IK143

ఎలెక్ట్రిక్ PSG మోటార్



● శుద్ధ స్వదేశి ● మిక్కిలి సామర్థ్యముగా పనిచేయును.
● చాలకాలము నమ్మకముగా పనిచేయునని గ్యారంటీ యివ్వబడును.
పూర్తి వివరములకు:—
పి. ఎస్. జి. అండ్ సన్సు చారిటి యిండస్ట్రియల్ యిన్స్టిట్యూట్, కోయంబత్తూరు సౌత్ యిండియా.

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది
నేవదీర్చును
జా కూజ, తెల్లని లేబిల్ అండ్
LTK 328

ప్రసిద్ధమైన పెద్దమైనవి
ఆయుర్వేదౌషధములు
పేరుపొందినవి
లభించును.
ఆర్థరసాయనశాలమిత్రులు

నాయకత్వము!

జీవామృతము



ఆయుర్వేదాశ్రమము
79, గోపతి నారాయణస్వామి వెట్టిరోడ్, త్యాగరాయనగర్, మద్రాసు.
అన్నిఫ్లైట్లలోను, కిరుసువర్తకు దొరకును.

అసమానమైన
రేడియం
ఎమరీ

రేడియం ఎమరీ
తగిన గ్రేడెడ్
గ్రెయిన్‌లలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును. ఇది లైసు మిల్లులు, సిలిండర్లు, ఎమరీ షీటర్లు, ఎమరీ గుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ పిల్లు, మెటల్ యింజస్ట్రీ, ఆప్టికల్ యింజస్ట్రీ, యెలక్ట్రో ప్లేటింగ్, వాల్వ్‌గ్రైండింగ్ మొదలైనవాటికి నుపయోగించును. హోల్ ఏజంట్లు:—
ఆనంద బ్రదర్సు,
గోరి బిల్డింగ్ (మైనూరు సంస్థానం)
దినుసులు గూడ దొరకును.
సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్,
ఎండూరి వీరయ్యవీధి, బెజవాడ.

శ్రీ గనోక్సైల్ అన్నిచోట్ల దొరకును
అన్నిరోగములను అద్భుతముగ తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

నల్లసముద్రపురేవు వైరెండుమైపులనుండి దాడి

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున అతిఘోరమగు యుద్ధము

మాస్కో, సెప్టెంబరు 3:—

నల్లసముద్రపురేవగు నవరాసిస్కు వైనజర్మనుదాడులు ప్రారంభమైనవి.

స్టాలినుగ్రాడుకు దక్షిణమున యుద్ధము చాలా ఘోరముగా నున్నది. రష్యాలో ఎప్పటను ఈ సంవత్సర మింతభయంకర మగు యుద్ధము జరుగలేదు.

కాకసస రంగం

మాస్కో, సెప్టెంబరు 3:—

సెబాస్టపూలు పడిపోయిన తర్వాత రష్యనుల చేతిలో మిగిలినది నల్లసముద్రపు రేవు పట్టణము నవరాసిస్కు. ఉత్తరమున అనపానుండి కోస్తా మార్గముగా నవ్వు జర్మనుసేనలు ఎంచుమించు నవరాసిస్కు వరకు వచ్చినవి. ఇంకొక జర్మను సేన క్రాస్నోడారు నుండి కాకససు పర్వతముల మీదుగా నవరాసిస్కు వచ్చు రైలుమార్గము ననుసరించుచున్నది. కాబట్టి ఒకవైపు నుండి కాక రెండువైపుల నుండి దాడి కీర్పడినది.

రష్యను తిరోగమనము

కోస్తా మార్గమున రష్యనులు వెనుకకు లెగ్గిరి. జర్మనుసేనల వరుసలు పురోగమనము సాగించు చున్నవి. జర్మనుసేన రష్యను సేనలలోనికి చొచ్చుకొని పోవుటవల్ల రష్యను సేన వీలిపోకుండుటకై వెనుకకు పోవలసి వచ్చెనని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములో కలదు. అనపా, నవరాసిస్కుల మధ్య క్రాస్నోమెనిడోవిస్కయా దారిలో శత్రువశమయ్యెను.

గ్రాజ్నీ మార్గము

కాకససు పడమటి భాగమున నవరాసిస్కు ముఖ్యయుద్ధరంగమై యుండగా, కాకససు తూర్పుభాగమున గ్రాజ్నీ పెట్రోలు గనుల వంకకు పోవుమార్గమున మజ్దూర్ ప్రదేశంలో మెలెకోనది ఉత్తరపుబడ్డు ముఖ్య యుద్ధరంగమైయున్నది. నదినిదాటి దక్షిణపుబడ్డు చేరుకొనుట, జర్మనుప్రయత్నము ఒకచోట నదినిదాటిన శత్రుసేన నిశ్శేషమైనది. ఇంకొకచోట కొలది శత్రుసేన నదిని దాటెను.

శత్రువు ఈనదిపై పరచిన 8 వంతెనలను నదిమీదుగా వచ్చుచున్న 8 బోట్లను రష్యను ఫిరంగులు ధ్వంసము చేసినట్లు రష్యను ప్రకటనలో కలదు. 3 శత్రువిమానములు పడగొట్టబడెను.

సెప్టెంబరు 3 వ తేది శత్రుసప్లయిలుగల 3 రైళ్లు నూరుబాంబులు నాశనమైనవి. శత్రుసైనికులు సైనికాధికారులు సుమారు రెండు వందలమంది హతులైరి.

స్టాలిన్‌గ్రాడురంగం

వాల్గానదిఒడ్డున గొప్పశత్రుసేనలు?

స్టాలిన్‌గ్రాడునకు సమీపమున ఉత్తరమున వాల్గానదిమీదనున్న డుబోవ్కాను గొప్ప జర్మనుసేనలు చేరుకొన్నట్లు జర్మనులు చెప్పుచున్నారు. స్టాలిన్‌గ్రాడు వాల్గానదిమీద నున్నది. డుబోవ్కాకును స్టాలిన్‌గ్రాడుకును మధ్యదూరము 30 మైళ్లు మాత్రమే. ఒకచోట శత్రువు టాంకులతోను, కాల్బల దళములతోను వాడిగానించెనుగాని మొదట తిరిమివేయబడెను. 400 మంది శత్రుసైనికులు మరణించిరి. కాని అంతటితో సైన్యముతోపాటు జర్మనులు మరల పరాక్రమించి రష్యనులను వెనుకకు నెట్టిరి. ఇంకొకచోట చాలా సన్నని కనుమలో గొప్పజర్మను సేన టాంకులతోసహా ప్రవేశించెను. ధారాళము లేని సన్నని ప్రదేశములో క్రిక్కిరిసియున్న శత్రుసేనపై రష్యనులు ఫిరంగుండ్ల వర్షము కురిపించుట సులభముగా నుండెను. నివరకు శత్రువు విపరీతనష్టముతో బయటపడునప్పటికి క్రూరశ్రమయయ్యెను.

దాన్ పడమటితీరము

స్టాలిన్‌గ్రాడుకు ఉత్తరమునున్న ప్రదేశములో స్టాలిన్‌గ్రాడుకు సమీపమున ఉత్తరమున నున్న స్థలములో ఈ విధంగా యుద్ధము జరుగుచున్నది. ఈ ప్రదేశమున మరియొక యుద్ధరంగము డాన్‌నది పడమటితీరము. డాన్‌నది పడమటి తీరమునుండి తూర్పుతీరముదాటి స్టాలిన్‌గ్రాడును చాలా జర్మనుసేనలు సమీపించినప్పటికి ఇంకను డాన్‌నది పడమటి తీరమున రష్యనుసేన లేకపోలేదు. డాన్‌నదిని దాటు శత్రుసేనలను ఈ సేన హింసించుచున్నది. ఈ సేనను వెడలగొట్టుటకై జర్మనులు సలిపిన దాడులన్నియు నిరర్థకమైనవి. ఇచ్చట వెనుక ప్రక్కనుండి ఆకస్మికముగా రష్యనులు మీద పడుటవల్ల పెద్ద జర్మను సేనలుకూడ సలాయనమును న్నవి.

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున

స్టాలిన్‌గ్రాడుకు ఉత్తరమున ఈ రీతిగా నుండగా, దక్షిణమున యిప్పుడు జరుగుచున్నంత ఘోరయుద్ధము ఈ సంవత్సర మెచ్చటను జరుగలేదని చెప్పవచ్చును. కడచిన రెండురోజులలో ఇచ్చట రష్యనులు 5 సార్లు తిరోగమనము సాగించవలసివచ్చెను. రష్యను సైనిక పంక్తులలో సందుచేసికొని ప్రవేశించిన జర్మనుసేన ఆ సందును విశాలంతో మెనరించుకొనగలిగెనని రాయిటరు ప్రత్యేక విలేఖరి వృత్తాంతమువల్ల తెలియుచున్నది. ఇట్లు జరిగినది, కాటాలిన్‌స్కోస్టాలిన్‌గ్రాడు రైలుమార్గమునకు సమీపమున. ఇచ్చట 200 జర్మను టాంకులును చాలా జర్మను కాల్బల డివిజనులును యుద్ధము సాగించుచున్నవి. శత్రుసేన తెరలు తెరలుగావచ్చెను. ఒకసేనయైన తర్వాత ఒకసేన సిద్ధము నుండెను. యుద్ధభూమికి మూడుగంటల కొకసారి శత్రువు క్రొత్తసేనలను పంపుచున్నాడు. ఈ యుద్ధభూమి ఒక కొండకును ఒక గ్రామమునకు మధ్యగానున్నది.

మొదట నాలుగు జర్మనుదాడులు మరలింపబడినను, శత్రుసేనలు మరల ముందుకు వచ్చి గోడవలెనున్న రష్యను సేనను భేదించుటకు ప్రారంభించి కొంతవరకు మనోరథసిద్ధి పొందెను.

10 లక్షల సేన

స్టాలినుగ్రాడునగరమును పట్టుకొనుటకు గాను శత్రువు సుమారు పది లక్షల సేనను ఉపయోగించుచున్నట్లు తెలిసినది.

విమాన యుద్ధము

స్టాలినుగ్రాడుపైకి విజృంభించు జర్మను విమానములు మొత్తములకును, రష్యనువిమానములకును జరుగుచున్న భయావహమగు యుద్ధములో చాలా జర్మను విమానములు కూలెను. శత్రువిమానములు నగరమువీదకు వచ్చి చిత్రజల్లుగా బాంబులు పరిపించుటకు వీలుపడుటలేదు.

మాస్కోరంగం

మాస్కోరంగంలో తీవ్రమగుప్రతిఘటనమును గడచి రష్యనులు ముందుకుపోవుచున్నారు. తీవ్రయుద్ధానంతరము రష్యనులాక్రమమునుండి జర్మనులనుతరిమివేసిరి.

రష్యను విమాన దాడులు

రష్యను సైమానికులు వార్సాపైదాడి సలిపినపుడు అచ్చటి జర్మను అధికారులు ఏమరియుండిరి. వార్సానుండి రష్యాకు జర్మనుసేనలు వచ్చుమార్గము ధ్వంసము చేయుటయే ఈదాడియొక్క ముఖ్యోద్దేశ్యము. రైలుస్టేషనుమీదను రైలుమార్గముమీదను చాలా బాంబులువేయబడెను.

కాంగ్రెసు నాయకులను వదలవలెను

భారత అసెంబ్లీలో తీర్మానము

కలకత్తా, సెప్టెంబరు 2:—

ఈ దిగువతీర్మానమును భారతశాసనసభలో ప్రవేశపెడతానని సేవనలిస్టు పార్టీ నాయకుడు డాక్టరు పి. ఎన్. బెనర్జీగారు నోటీసు యిచ్చారు.

"ఇప్పుడు దేశములో జరుగుచున్న అల్లరులు అణిగిపోవుటకున్ను, మిత్రమండలివారి యుద్ధప్రయత్నానికి తోడ్పడుటకును అధికముగా జరుగుటకున్ను ఆగస్టునెల 7 తేదీ నుంచి అరెస్టుచేయబడినట్టి కాంగ్రెసువారి నందరిని వెంటనే వదలివేయవలెను. భారతశాసనసభలోని అన్నిపార్టీల ప్రతినిధులతోను కూడిన జాతీయప్రభుత్వమును పెంటరులో యేర్పరుచుటకు వెంటనే అన్ని యేర్పాటులను చేయవలెను. ఈ ప్రభుత్వము భారతశాసనసభకి బాధ్యతగా వుండవలెను. గవర్నరులు గల ప్రతిరాష్ట్రములోను కూడా యిటువంటి బాధ్యతాయుత ప్రభుత్వమునే యేర్పరచవలెను." అని భారతశాసనసభ్యులు గవర్నరుజనరలును అతని కార్యవర్గమువారిని కోరుకున్నారు.

సాలమన్ దీవులలో దిగుటకు జపానీయుల కొత్తయత్నం

అమెరికనులు శత్రువుకు నష్టం కలిగించుట

8 శత్రువిమానాలు నష్టమయ్యెను

వాషింగటన్, సెప్టెంబరు 2:—

నాకాశాఖ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

దక్షిణ పెసిఫిక్ రంగమందు జాన్నాయ భాగమున గలపాలమన్ దీవుల కూటమిలో పలుదీవులందు తమసేనలను కొన్నింటిని దింపి స్థావరాలేర్పరుచుకోవలెనని జపానీయులు కొత్తగా అనేక యత్నాలు గావించిరి. గడాల్‌కనాలు స్థావరంనుండి అమెరికను విమానాలు ఈ విధముగా సైన్యాలు దింపటానికి వచ్చిన శత్రునావలమీద దెబ్బతీసెను. శత్రునావల కెంతనష్టం కలిగినది తెలియలేదు.

పాలున యీ దీవులలో దిగగల్గిన శత్రుదళాలను అమెరికను మెరైను యోధులు వెదకి నిశ్శేషమొనర్చుటకు యత్నించుచున్నారు.

సెప్టెంబరు 2 వ తేదీ ఉదయమున అమెరికను గాలికోట విమానం సాంటా ఇసబెల్ దీవి ఉత్తరకోస్తాను పహారాచేస్తూ నొక టాంకరో లేక జలవిమానమో కనబడగా దానిని బాంబుచేసి తగులబడునట్లు చేసెను.

ఇదే కాలమున 18 శత్రుబాంబరు విమానాలు కొన్ని పోరాట విమానాలసాహాయ్యముతో గడాల్‌కనాలు లో మనస్థావరాలమీద దాడిగావించెను. మన రక్షణవిమానాలు వాటితో పోరాడి మూడు శత్రుబాంబర్లను 4 పోరాట విమానాలను పడగొట్టెను. విమానఘ్న శతఘ్నులు మరొకశత్రువిమానాన్ని కూల్చెను మనస్థావరాలకు నష్టం స్వల్పము. శత్రువిమానాలు అపుడపుడు మనస్థావరాలపై దెబ్బతీస్తునప్పటికి గడాల్‌కనాలు, టులాగిప్రాంతాలలో మనస్థావరాలు సైన్యాలతోను యితర రక్షణలతోను బలపరుపబడుచున్నది.

కకోడాలో శత్రుపోటు హెచ్చుచున్నది

మిత్రమండలి ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

కకోడాలో శత్రుపోటు ఉద్ధృతము హెచ్చుచున్నట్లు అధికారరీత్యా ప్రకటింపబడెను. హెచ్చుచున్న బలముతో శత్రువు గావించుచున్న దాడులను మన భూసైన్యాలు అడవిని జరుగుచున్న పోరాటములో శత్రుగమనమును ప్రతిఘటిస్తున్నవి. మనసైన్యాలకు సహాయముగా మన పోరాటవిమానాలు శత్రుసేనల స్థావరాలను సప్లయి మార్గాలను తీవ్రంగా బాంబువేస్తున్నవి.

జపాను నావలను నష్టపరుచుట

వాషింగ్టన్, సెప్టెంబరు 3:—

గురువారం రాత్రి తెలుపబడిన నాకాశాఖ ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

దూరప్రాచ్య సముద్రములందు అమెరికను జలాంతర్గాములు ఒక జపానీసు చిన్న క్రూయిజరును రెండు చిన్న రవాణా నావలను ఒక మధ్యరకం టాంకరును ఒక చిన్న స్టీమరును ముంచెను. రెండు పెద్ద టాంకరులను దెబ్బతీసెను. ఒక మధ్యరకం సామానుల నావ కూడా పెడి బహుశా మునిగియుండును.

ఆగిపోయిన పత్రికాసంపాదకుల సభ

(:)

బొంబాయిలో 14 తేదీని జరుపు నుద్దేశము

బొంబాయి, సెప్టెంబరు 2:—

బొంబాయిలోని పత్రికా సంపాదకులగు శ్రీ శ్యామలాలు గాంధిగారొక ప్రకటన గావించుచు, ఆపుచేయబడిన పత్రికలకేమును రక్షించుటకై సదరు పత్రికా యజమానులయొక్కయు, సంపాదకులయొక్కయు సభ జరుగునని తెలుపుచున్నారు. "దేశములో 90 పత్రికలు ఆగిపోవుట వలన విపరీతస్థితి యేర్పడినది. పత్రికా సంపాదకుల సభవారు పత్రికలకు గౌరవప్రదమగు ప్రతిపత్తి కలుగజేయ వాలకపోయిరి. ఈ సభవారేమో చేతురని పత్రికలును, ప్రజలును పెట్టుకొన్న ఆశలు భగ్నమైనవి. ఇది వరకు కంటె తీవ్రతరమైన నియమములను ఢిల్లీకమిషనరు జారీచేసెను. ఆగిపోయిన పత్రికలు మరల ప్రచురణ ప్రారంభింపవలెనని పత్రికా సంపాదకుల సభవారు గావించిన సలహాఎంతమాత్రము సమంజసముకాదను అభిప్రాయము దేశములో వ్యాపించినది. కనుక ఆపబడిన పత్రికాసంపాదకుల యొక్కయు, యజమానుల యొక్కయు సభ సెప్టెంబరు 14 వ తేదీన జరుగును. అందరువచ్చి సభను జయప్రదము గావింపవలెను." అని శ్యామలాలు గాంధిగారు చెప్పుచున్నారు.

(అ. ప్రె.)

కల్లుదుకాణములు పికెటింగు

బెజవాడ, సెప్టెంబరు 2:—

బెజవాడలో కల్లుదుకాణములవద్ద నిన్నటేదు పికెటింగుచేయగా పోలీసువారు లాఠీచార్జి చేసిరి. కొందరకు దెబ్బలుతగిలెను.

రాకపోకలు

మదరాసు, సెప్టెంబరు 4:—
శ్రీ. శ్రీనివాసమూర్తిగారు, హిందూ సంపాదకులు నిన్నమాయాయంత్రం వచ్చిరి. టి. జె. పార్థసారథిగారు, బెంగుళూరికి వెళ్లిరి. డైరక్టరు నిన్నరాత్రి ఊటకమండుపోయిరి.
వ్యా ఎ. జె. కింగు, వ్యాగ్రి వాడ్సువర్తగార్లు నిన్నరాత్రి కొడైకనాలు పోయిరి.

వేలము అమ్మకము

వేలం తేదీ 7—9—42

ఉలవందేశి సినిమాటాకీసు రజుపేటి 10" బం. 250 రీలు 21" బం. డబ్బాలు 16 2×24, 50+16 ప్రింటులు 8 బల్బులు బాటరీ బల్బు పట్టుకపోవుట కొలువలు భూమిపట్టి కోర్టులో చెప్పిన వలకు లంక పద్మావతం, ఉలవందేశి, మిరాశీమ్మంగారు.

న్యూ గ్లోబ్ NEW GLOBE
మౌంటురోడ్డు. ఫోన్: 86266.
సెప్టెంబరు 5-వ తేదీ శనివారంనుంచి
ప్రతిరోజు సాయంత్రం గం 3, 6-15, 9-30 లకు
మాడు ఆటలు
6-వ తేదీ ఆదివారం ఉదయం గం10 లకు ప్రదర్శనము
విద్యార్థులకు బహుమానము బడసిన
"GINGER ROGIERS'.
Adolphe MENJOU ...George MONTGOMERY
నటించిన
"ROXIE HART"
20 సెంటీ-ఫాక్సు కామెడీలోనూ యుద్ధవార్తలు.

సన్ థియేటరు
4-9-42 శుక్రవారం నుండి 4-వ వారము
యం. కె. త్యాగరాజభాగవతార్,
నటించిన
అశోక్‌కుమార్
తమిళము
ప్రదర్శనములు, మ్యూటినీలు మామూలు.
రాబోవు మార్పు:-దీనబంధు తెలుగు

ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్, మద్రాసు.

స్వల్ప వెట్టుబడిదారులకు పాలసీలు

స్వల్ప ఆదాలను లాభములతోకూడిన మా ఎండోమెంట్సుపాలసీలపై సురక్షితముగా పెట్టుబడి కొనవచ్చును. ఏలనన అవి లాభముసంపాదించుటయే కాక వృద్ధాప్యము ఆవరించినపుడుగాని లేక ఆశ్రితులకుగాని మంచి మొత్తమును చేకూర్చును.
వి. వెంకటాచలం, యం. ఏ., బి. యల్.,
సెక్రటరి.

మీ హృదయమును హరించు ప్రేమమయ కథ!
మరుపురాని మనోహరమగు పాటలు!
కడుపుబ్బ నవ్వించు హాస్యరసము!

ఇవన్నియు షాలిమార్ అత్యద్భుత చిత్రరాజములో

ఏక్-రాత్

తారలు మెరయుచున్న ఏకరాత్రమునాటి ప్రేమాతిశయములు.
క్రిక్కిరిసిన ప్రేక్షకులకు ప్రదర్శింపబడుచున్నది.

నీనా - పృథ్వీరాజ్
మరియు
ముబారక్, ముంతాజ్ కే.ఎన్. సింగ్ &
రాజకుమారి శుక్ల.

స్టార్ లో రోజు 3 ఆటలు 3-15; 6-15; 9-30.

రేట్లు రు. 1-8; 1-2; అ. 12, 9, 6, 4½. కన్సెషన్లు కాంప్లిమెంటరీలు నిలిపివేయబడును.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.